బెస్ట్ సొసైటీగా చెల్పూర్ ఎంపిక



నవతెలంగాణ-గణపురం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బెస్ట్ సొసైటీగా చెల్పూర్ సొసైటీ ఎంపికైంది. దీంతో సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డిని బుధవారం డీసీసీబీ జిల్లా అధ్యక్షులు మార్నేని రవీందర్‌రావు ఆధ్వర్యంలో సన్మానించారు. సహకార కేంద్రం బ్యాంక్ నుండి సొసైటీ చెల్పూర్ పంట రుణాలు తీసుకున్న మొత్తం తిరిగి బ్యాంకుకు చెల్లించినందుకు ఏ కేటగిరి వచ్చిందన్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో బెస్ట్ సొసైటీగా ఎంపికైందన్నారు. దీనికి కృషి చేసిన మార్నేని రవీందర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

గురువారం 29 జూన్ 2023

రాయినిగూడెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం రాయినిగూడెం గ్రామంలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మారుమూల గ్రామాలకు కూడా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మసిపెద్ది పుష్ప సత్యనారాయణరావు, సర్పంచ్ పిడబోయన స్వామి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కల్తీ రంజిత్, వజ్జ రాజు, చేర్పుల రాజన్న, రామారావు, అప్పాజీ, అయిలయ్య, మసిక మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ- హనుమకొండ

బహుభాషా కోవిదుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం భాస్కర్ అన్నారు. మాజీ ప్రధానమంత్రి తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు జయంతి ఉత్స వాలు హనుమకొండలో బుధవారం నిర్వహించారు. దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ పీవి నరసింహరావు దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి గొప్ప ఆర్థిక వేత్తగా పేరు తెచ్చుకొని దేశానికి అనేక సేవలందించారని కొనియాడారు. దేశంతో పాటు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించిన ఆ మహానుభావుడికి అతని చివరి రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవమానాలకు గురి చేసినట్టు చెప్పారు. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ పివి నరసింహ రావు పట్ల అభిమానంతో వారి జయంతి,వర్ధంతి ఉత్సావాలను అధికారికంగా నిర్వహిస్తు వారి కుటుంబ సభ్యులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించి గౌరవించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, పీవీ నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ సురభి వానిదేవి, విప్ ప్రభాకర్, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య,ఎల్ రమణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు..



బాధితులకు బాసట 'భరోసా'

వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ - వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

లైంగిక దాడులకు గురైన మహిళలు, చిన్నారులకు భరోసా కేంద్రం బాసటగా నిలుస్తుందని వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. బుధవారం వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో భరోసా కేంద్రం నాల్గవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సుబేదారిలోని భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ కార్యక్రమానికి వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బాధితులకు ప్రభుత్వం నుండి వచ్చిన పరిహారాన్ని పోలీసు కమిషనర్ వారికి అందచేశారు. నష్టపరిహారంతోపాటు చిన్నారులకు దుస్తుల పంపిణీ చేశారు. అనంతరం పోలీసు కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ భరోసా కేంద్రం ఏర్పాటు చేసి మూడు వసంతాలు పూర్తయ్యిందని, నాల్గవ యేటా ప్రవేశించిందన్నారు. భరోసా కేంద్రం పనితీరు బాగుందని అభినందించారు. ఈ కేంద్రం 322మంది బాధితులకు అండగా నిలిచిందన్నారు. వీరికి రూ.1.15 కోట్లను పరిహారంగా అందించారన్నారు. భరోసా కేంద్రం తీసుకున్న చొరవతో 17మంది నిందితులకు శిక్షలు పడ్డాయని, ఇందులో ఐదుగురు నిందితులకు కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించిందన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డిసిపి మురళీధర్, ఎసిపి డేవిడ్‌రాజు, భరోసా కేంద్రం ఇన్స్‌పెక్టర్ సువర్ణ, ఎస్సైలు శ్రావణి, లక్ష్మీ, సిబ్బంది సాగరిక, నవ్య, పవిత్ర, రజిత, సంధ్య, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్యం చేరడానికి ప్రణాళిక అవసరం

జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

లక్ష్యం చేరడానికి శ్రద్ధ పట్టుదల కృషి, ప్రణాళిక అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్ అన్నారు. కాటారం మండలంలోని గంగారం గ్రామానికి చెందిన ములుకల్ల స్ఫూర్తి ఇటీవల ప్రకటించిన నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో 720 మార్కులకు గాను 603 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచింది కాగా బుధవారం జిల్లా కేంద్రంలోని డిఈవో కార్యాలయంలో స్ఫూర్తిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన గుణాత్మకమైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. స్ఫూర్తి ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు కాటారం మోడల్ పాఠశాలలో విద్యను అభ్యసించడం జరిగిందని ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ కిషన్‌రావు, ఎస్ఓ రాజగోపాల్, ఎస్ఓ కరుణాకర్, డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ శనగరపు భద్రయ్య, తపస్ జిల్లా అధ్యక్షుడు ఎం తిరుపతి, పేరెంట్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రొఫెసర్ల కు కావలసిన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సింగరేణి అధికారులను ఆదేశించారు. బుధవారం భూపాలపల్లి లోని మెడికల్ కాలేజీలో బోధించడానికి నియమితులైన ప్రొఫెసర్ల కోసం సింగరేణి రామప్ప క్వార్టర్స్ లోని 3 బ్లాక్‌లను కేటాయించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, సింగరేణి జీఎంతో కలసి క్వార్టర్స్‌ను సందర్శించారు. మూడు క్వార్టర్స్‌లలో వారికి కావాల్సిన మౌళిక వసతులను, మెస్‌ను నెలకొల్పాలని సింగరేణి అధికారులను కోరారు. ఇందులో భాగంగా మహిళ ప్రొఫెసర్ లకు పురుషులకు వేరు వేరుగా క్వార్టర్స్‌ను కేటాయించడం జరిగిందని, అందరికి ఒకే మెస్ కాకుండా వేరువేరుగా భోజన వసతి కల్పించాలని అన్నారు. క్వార్టర్స్ లో వారికి కావాల్సిన మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్స్‌పాల్ రాజు దేవుడే, సింగరేణి జీఎం శ్రీనివాసరావు, మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్లు, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యా వ్యవస్థలో 'ఎంజీఎం' ప్రభంజనం

నవతెలంగాణ-గణపురం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామం ఖఎ 2013లో మహా గణపతి మోడల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎంజీఎం పాఠశాలను స్థాపించారు. అచంచలమైన కీర్తిని సంపాదిస్తూ, అందరి మన్ననలను పొందుతూ అలుపెరుగని దీక్షతో విద్యా క్షేత్రంలో పసిడి పంటలు పండి స్తూ మకుటం లేని మహారాజులా కొనసాగుతున్న ఎంజీఎం విద్యాసంస్థ కొనసాగుతోంది. చెల్పూర్ పరిసర ప్రాంతాల్లోని పాఠశాలలకు తలమానికమై నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందిస్తూ మట్టిలో మాణిక్యాలను తయారు చేస్తూ విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను, నూతన ఆవిష్క రణలు,పోకడలు,చిన్నారులకు అందిస్తున్నారు. ఆటపా టలతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ నూతన ఒరవడిని సృష్టిస్తున్న ఎంజీఎం విద్యాసంస్థ జయశంకర్ జిల్లాలో జయకేతనం ఎగురవేస్తూ అగ్రగామిగా నిలుస్తోంది. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్, డైరెక్టర్ సిలువేరి శ్రీనివాస్ విద్యా సేవలో అపార అనుభవం కలిగి ఎటువంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బందికి ప్రతిరోజు దిశానిర్దేశం చేస్తూ ఏ విషయంలోనూ రాజీ పడకుండా సకల సౌకర్యాలు, మౌళిక వసతులు కల్పిస్తు న్నారు. ప్రీ ప్రైమరీ తరగతులకు ప్లేవే మెథడ్ లో విద్యా బోధన,1 నుండి 5వ తరగతి వరకు సీబీఎస్ఈ కరికులం, 6 నుండి 10వ తరగతి వరకు ఐఐటి మరియు మెడికల్ ఫౌండే షన్, ఆడియో విజువల్ స్మార్ట్ క్లాసెస్‌తో లైవ్ టీచింగ్, మ్యాథ్స్,సైన్స్ ల్యాబ్‌లతో పాటు లాంగ్వేజ్,కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణ, అనుభవం అంకిత భావం కలిగిన క్వాలిఫైడ్ టీచర్లతో విద్య బోధన చేపిస్తున్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో గణనీయమైన మార్పుకు శ్రీకారం చుడుతు న్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తూ వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారు. ప్రైమరీ స్థాయి నుండే కాలిగ్రఫీ శిక్షణ, అబాకసుతో ప్రైమరీ ప్రోగ్రాం నవోదయ, టీఎస్ఆర్ఎస్ మొదలగు పోటీ పరీక్షలు, మార్షల్ ఆర్ట్స్, డ్యాన్స్, యోగ, క్రీడలలో ప్రత్యేక శిక్షణనిస్తున్నారు. గత ఏడు సంవత్సరాలుగా పదవ తరగతి ఫలితాల్లో అత్యున్నత ఫలితాలతో ప్రభంజనం సృష్టిస్తూ 100శాతం ఉత్తీర్ణతతో విరాజిల్లుతోంది. ఎంతోమంది తల్లిదండ్రుల సహాయ సహకారాలను, విద్యాభిమానుల, ఆదరాభిమానాలను చూరగొంటోంది. అత్యున్నత విద్యను, నైతిక విలువలను చిన్నారులకు అందిస్తూ విద్యా సేవలో అజరామరమైన కీర్తిని సాధించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేస్తోంది. 2022-23 విద్యా సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రెండు 10/10 జీపిఏలతో పాటు 20మంది విద్యార్థులు 9.0 పైగా జీపిఏ సాధించి పాఠశాల ప్రతిభను నలుదిశలా వ్యాపింపజేశారు. ఈ విద్యాసంస్థలో ప్రతి తల్లి ,తండ్రి తమ పిల్లలను చేర్పించే విధంగా చూడాలని పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభి మానులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పట్టాలతోపాటు ఇండ్ల నిర్మాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి

నవతెలంగాణ - ఐనవోలు

దళితులు వేసుకున్న గుడిసెలకు పట్టాలిచ్చి గృహాల నిర్మాణం కోసం రూ.15 లక్షలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. బుధవారంం వెంకటాపురం గ్రామంలో పేదలు వేసుకున్న గుడిసెలను చక్రపాణి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం బేకరీ మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో చక్రపాణి మాట్లాడారు. గత రెండు సంవత్సరాల క్రితం ప్రజలు వేసుకున్న గుడిసెలకు ప్రభుత్వం పట్టాలిచ్చి ఇండ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు మొత్తం రూ.15 లక్షలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రిస్టియన్ మైనార్టీ దళితుల పె హత్యలు అత్యాచారాలు పెరుగుతున్నాయని అన్నారు. మత విద్వేషాలతో అల్లర్ల సృష్టించేలా బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని అన్నారు. ఇలాంటి పార్టీలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. స్థానిక సర్పంచ్ రేణుక శ్రీనివాస్ కలవడంతో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి గబ్బెట రాంకుమార్, బేకరీ మోహన్ రావు, ఉప్పలయ్య, నరసయ్య, పోచమ్మ, ఎల్లమ్మ, మాజీ సర్పంచ్ మాణిక్యం, ఆనందం, కుమార్, సృజన ఎల్లమ్మ, రాజమణి పాల్గొన్నారు.





దళితులకు పట్టాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం)

హనుమకొండ : న్యూ శాయంపేటలోని పేద దళిత బహుజ నులకు ప్రభుత్వ భూముల్లో పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించివ్వాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎం చుక్కయ్య డిమాండ్ చేశారు. బుధవారం 31 డివిజన్ లోని ఇందిరాగాంధీ బస్టాండ్ కూడలిలో న్యూ శాయంపేట దళిత భూములు కోల్పోయిన నిర్వా సితులకు శాయం పేటలో నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్స్ ఇండ్లు 45 కుటుంబాలకు ఒక్కొక్క కు టుంబానికి రెండు చొప్పున ఇవ్వాలని హైకోర్టు డైరెక్షన్‌లో అమలు చేయాలని అన్నారు. కందుల బండ పై 40 సంవ త్సరాల నుండి బండ కొట్టుకుంటూ జీవనం కొనసా గిస్తున్న నిరుపేద దళితులైన వారందరికీ ఆ ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న కుటుం బాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి పట్టాలిచ్చి వారికి పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) కాజీపేట్ మండల కార్యదర్శి తోట్టె మల్లేశం, సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్య క్షులు వేల్పుల సారంగపాణి, ఆధ్వ ర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఎం చుక్కయ్య హాజరై మాట్లాడుతూ న్యూశాయంపేట లోని దళితుల కుటుంబాలకు, బహుజన వర్గానికి చెందిన నిరుపేద అర్హులైన వారందరికీ ప్రభుత్వ భూములలో పట్టాలు ఇచ్చి పక్క ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. దళితుల భూములకు సంబంధించిన సర్వేనెంబర్ 343, ఎనిమిది ఎకరాల 20 గుంటల భూమిని ప్రభుత్వం తీసుకుని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్వ హిస్తున్నదన్నారు. వీటిలో నిర్వాసితులైన వారందరికీ ప్రతి కు టుంబానికి రెండు డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, సీపీఐ(ఎం) కాజీపేట మండల కార్యదర్శి తొట్టె మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కందుల బండ సర్వేనెంబర్ 579లోని 7ఎకరాల16గుంటల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు పట్టాలిచ్చి డబుల్ బెడ్‌రూమ్ కోసం రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వస్కుల మల్లేశం, కొట్టే శివ, దయాకర్, మూర్తి, లక్ష్మణ్ ,భాగ్య, వసంత, రాజు, శ్రీను, తదితర భూ బాధితులు నివాసితులు పాల్గొన్నారు.



కనీస వేతనం రూ.27 వేలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ పాఠశాలల్లో ఏండ్ల తరబడి పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం రూ.27 వేలు చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరాహార దీక్షలకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం తక్కువ వేతనాలు చెల్లిస్తూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లతో వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. ఆయా పాఠశాలల్లో రూ. 1600 నుంచి రూ.4 వేల వరకు తక్కువ వేతనం చెల్లిస్తుందన్నారు. చాలీచాలని వేతనాలతో స్వీపర్లు నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వారిని పర్మనెంట్ చేస్తానని కేసీఆర్ మాట ఇచ్చి పది సంవత్సరాలైనా సమస్య పరిష్కరించట్లేదన్నారు. స్కూళ్లలో గదులు ఊడ్చి, నీళ్ల పెట్టడం, గంట కొట్టడం, మరుగుదొడ్ల షాప్ చేయడం, బెంచీలు సరి చేయడం తదితరవి ఉదయం నుండి సాయంత్రం వరకు స్కూల్లోనే ఉండి పనిచేస్తున్నారన్నారు. వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం కూడా అమలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో కుటుంబ అవసరాలు తీరక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ పదేండ్లలో ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ.27 వేలు ఇచ్చి వారి ఉద్యోగాన్ని పర్మినెంట్ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, నాయకులు మిట్య నాయక్, దూసరి నాగరాజు, తోటి దేవదానం, కళ్యాణం లింగం, మద్దోదు రామచక్యం తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-గోవిందరావుపేట

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని గృహ నిర్మాణానికి రూ.10 లక్షలలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు మండల వ్యాప్తంగా ఉన్న పేదలంతా ధర్నా చేపట్టారు. బి రెడ్డి సాంబశివ హాజరై మాట్లాడుతూ జీవో 58 ప్రకారం అర్హులైన పేదలకు పట్టాలు ఇచ్చి గృహ నిర్మాణం కోసం రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. గతంలో కేసీఆర్ ప్రకటించిన రూ.5లక్షలు సరిపోవట్లేదని, ఇప్పుడు రూ.3 లక్షలు నిర్మాణం కోసం ఇస్తే ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి గహ నిర్మాణం ఖర్చులు రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పేదలనందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ రాజేందర్‌కు అందజేశారు. డిమాండ్లను ప్రభుత్వం ముందుకు తీసుకువెళతానని ఆఐ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ఆగిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొదిళ్ల చిట్టిబాబు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గొంది రాజేష్, కొట్టెం కష్ణారావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి సంజీవ, ఐద్వా మహిళా సంఘం నాయకులు రాజేశ్వరి కవిత సిరిబలి జీవన్, పిట్టల అరుణ్, మాదాసి శ్రావణ్, అరవింద్‌తోపాటు 800 మంది పేదలు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల జాక్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం జిల్లా కన్వీనర్ బోనాల రాజమౌళి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీఆర్‌సీ కాల పరిమితి ముగిసినందున జూన్ 2023 నుండి అమలయ్యే విధంగా కొత్త పీఆర్సి కమిటీని నియమించాలని కోరారు. బకాయి ఉన్న 2 డీఏలను విడుదల చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమును పటిష్ట పరిచి, నగదు రహిత వైద్యాన్ని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతీ నెల ఒకటో తేదీన పెన్షన్లు చెల్లించాలని, నెలల తరబడి ఈ- కుబేర్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. కనీస పెన్షన్ రూ.30 వేలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ భవేష్ మిశ్రాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాక్ పరిశీలకులు పెండ్యాల బ్రహ్మయ్య, జిల్లా కో కన్వీనర్ వరుణకుమారి, జే. కరుణాకర్ రావు తదితరులు ఉన్నారు.

నగదు రహిత చికిత్సలు అందించాలి

జిల్లా కలెక్టర్‌కు జిల్లా పెన్షనర్స్ జేఏసీ వినతి

నవతెలంగాణ-ములుగు



పెన్షనర్స్ అందరికీ అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో నగదు రహిత చికిత్సలు అందించాలని పెన్షనర్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ జగన్నాథం తెలిపారు.తెలంగాణ పెన్షన్ దారుల సంయుక్త కార్యచరణ సమితి పక్షాన బుధవారం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తీర్మానించారు. అనంతరం జగన్నాథం మాట్లాడుతూ అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో పెన్షనర్లందరికీ నగదురహిత చికిత్స అందించాలని, ఈహెచ్ఎస్ స్కీమును యూనివర్సిటీలో, రిటైర్డ్ కాలేజీలో, టీచర్స్, జిహెచ్ఎంసి, ఎయిడెడ్, మార్కెటింగ్ సంస్థల పెన్షనర్లకు వర్తింపజేయాలని, ప్రతి జిల్లాకు రెండు వెల్నెస్ సెంటర్స్ ను ఏర్పాటు చేసి మందులు, పరీక్షలు సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు పెన్షనర్లకు కావాల్సిన రెండు డిఏలను వెంటనే చెల్లించాలని, జులై 1 నుండి నూతన పే స్కేల్ కోసం వెంటనే నూతన పిఆర్సి ఏర్పాటు చేయాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టా లన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ సంఘం పక్షాన చంద్రమౌళి, సిహెచ్ ఐలయ్య, డి సూరయ్య, కె యాదగిరి, జై బాలు, కే నర్సయ్య, అనంతలక్ష్మి, కుమారస్వామి, రామస్వామి, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి : నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-భూపాలపల్లి





మహిళా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆల్ ఇండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు నలిగంటి రత్నమాల పిలుపునిచ్చారు. బుధ వారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ప్రథమ మహాసభ కు విజయలక్ష్మి, కోమల అధ్యక్ష వహిం చగా రత్నమాల హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన 8 సంవత్స రాలలో మహిళా వ్యతిరేక విధానాలు అవలంభిం చడం సిగ్గుచేటని అన్నారు. మోడీ సర్కారు పెద్ద నోట్లను రద్దుచేసి నల్లధనాన్ని బయటకు తీసి జీరో అకౌంట్ హోల్డర్లకు రూ.15 లక్షలు వేస్తామని విస్మ రించారన్నారు. ఇంటి స్థలం ఉన్న పేదలకు రూ.10 లక్షలు ఇల్లు నిర్మాణానికి ఇస్తామని మాటిచ్చి నిర్లక్ష్యం చేశారన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి మహిళా రాష్ట్రపతినే పార్లమెంటు ప్రారంభానికి పిలువకపోవడం మహిళా వ్యతిరేక విధానాలకు నిదర్శనం అన్నారు. ఉపాధి హామీని మున్సిపాలిటీలలో నగర పంచాయతీలలో కార్పొరే షన్లలో ఎత్తివేసి మహిళలకు తీరని అన్యాయం చేశా రన్నారు. బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుం డా పోయిందన్నారు. మహిళల మీద హత్యలు, అత్యా చారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ప్రశ్నించే మహిళా గొంతులను నొక్కుతున్నారన్నారు. చందు అనే స్వతంత్ర జర్నలిస్టు మీద కుట్రజేసి చంపాలనే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. మోడీ పాలనలో కొత్త పరిశ్రమలు, కొత్తగా కొలువులు లేవన్నారు. మోడీ పాలన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల పునాదుల మీద నడుస్తుందన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బందు సాయిలు మాట్లాడుతూ... మోడీ సర్కారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తప్పు పడుతుందన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని నూతన సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుంచి రద్దు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో రజిత, పద్మ, వల్లపు లక్ష్మి, ఎండి షాన్వి, కే రజిని, ఏ స్వాతి, దుర్గం రోజా, వి ఉషారాణి, టి రజిత, కే భాగ్యలక్ష్మి, టి సౌందర్య, బంధు సుజాత, బి మౌనిక, బి స్వాతి, లత పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
గురువారం 29 జూన్ 2023

జీపీ రికార్డులను డీఎల్పీఓ పరిశీలన

నవతెలంగాణ-చిట్యాల



మండలం లోని నవాబుపేట గ్రామ పంచాయతీ రికార్డులను బుధవారం డీఎల్పీఓ సుధీర్‌కుమార్ పరిశీలించారు. జీపీ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుచరిత, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల సిఐ నుంచి డీఎస్పీగా పదోన్నతి పొందిన జానీ నరసింహులు బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డిని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా నరసింహులుకు ఎస్పి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఉద్యోగ జీవితంలో పదోన్నతి అనేది మరింత బాధ్యతను పెంచుతుందని, నిజాయతీగా, అంకితభావంతో పనిచేస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.



జులై-1 నుంచి ఆపరేషన్ ముస్కాన్ -9

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడ్మిన్ ఎస్పి వి శ్రీనివాసులు

నవతెలంగాణ-భూపాలపల్లి

తప్పిపోయిన చిన్నారులు, వీధి బాలలు, బాల కార్మికులు, మానవ అక్రమ రవాణాకు గురైన చిన్నారులు, భిక్షాటనలో ఉన్న చిన్నారులను గుర్తించడానికి జూలై 1 నుంచి 31 వరకు నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్ -9 స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడ్మిన్ ఎస్పీ వి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ స్పెషల్ డ్రైవ్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎస్పి అడ్మిన్ శ్రీనివాసులు మాట్లాడుతూ నిస్సహాయ పిల్లల కోసం అంకితభావంతో పనిచేయాలని, పోలీసు శాఖతో పాటు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, సమన్వయంతో పనిచేసి, సత్ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగ ఇంఛార్జి ఇన్స్పెక్టర్ వెంకటేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.రామ్ కుమార్, ఎస్సై ఊర్మిళ, సి డబ్ల్యూ సి మెంబర్ దామోదర్, డిటి సౌజన్య, డాక్టర్ అన్వేషిని, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి అందరూ సహకరించాలి

కమిటీ ఆధ్వర్యంలో విరాళ పుస్తకాల ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

పోచమ్మ తల్లి పునర్ ప్రతిష్ట ఆలయ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు గణపురం సర్పంచ్ నారగాని దేవేందర్, ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో విరాళాల పుస్తకాలను ఆవిష్కరించారు. కమిటీ నిర్ణయం మేరకు తొలి ఏకాదశి అనంతరం విరాళాల సేకరణ ప్రారంభించడం జరుగుతుందని కమిటీ ఆధ్వర్యంలో నిర్ణయించారు. ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పున ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ నాగపూర్ శ్రీనివాస్ గౌడ్ గౌరవ అధ్యక్షులు ఘనపురం సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్, ఉప సర్పంచ్ పోతర్లఅశోక్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు వడ్లకొండ నారాయణగౌడ్, మామిడ్ల మల్లిఖార్జున్‌గౌడ్ అంపోజ్వల రవీందర్‌రెడ్డి, పొతర్ల మల్లికార్జున్ యాదవ్, బత్తిని శివశంకర్ గౌడ్ గంధం ఒధాకర్, చిలుమోజు భాస్కర్, ఆరుమూళ్ల ఎల్లస్వామి, దూడపాక దుర్గయ్య, బొట్ల శ్రీనివాస్, పుప్పాల దీపక్, ముక్కెర సాయిలు, గౌడ్ కొయ్యల గౌతమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



యువతే రాజకీయాలను ప్రక్షాళన చేయాలి

టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రొఫెసర్ ఎండి రియాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి

యువతే రాజకీయాలను ప్రక్షాళన చేయాలని, అందుకోసం యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రొఫెసర్ ఎండి రియాజ్ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎన్.ఎస్.యు. ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అధ్యక్షతన రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ పై కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రొఫెసర్ ఎండి రియాజ్ హాజరై మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయాల్లో నానాటికీ విలువలు పడిపోతున్నాయని, వాటిని గాడిలో పెట్టి సమాజాన్ని బాగు చేయాల్సిన సమయం ఆసన్నమైందని, అందుకు యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు. రాష్ట్రంలో నిరంకుశ పాలనను తరిమికొట్టడానికి విద్యార్థులు నడుం బిగించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించబోయే రాజీవ్ గాంధీ ఆన్లైన్ కాంపిటీషన్ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాజీవ్‌గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం బట్టు కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు ప్రొఫెసర్ రియాజ్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, దబ్బేట రమేష్, సీనియర్ నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నగునూరి రజినీకాంత్, యూత్ నాయకులు ప్రేమ్, సురేష్, మహేష్, ఉదయ్, వినయ్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లతో వారాంతపు సమీక్ష

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జీపీ ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం వారాంతపు సమీక్ష సమావేశం ఎంపీపీ రాణి బాయి రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ హరితహారం కింద ప్రతి గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమం టార్గెట్ మేరకు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున వారం పది రోజులలో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ ఏపీఓ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామ పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అన్నారు. నూతనంగా పనులను చేపట్టుటకు గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా ఎంపిక చేసి సంబంధిత ప్రతిని కార్యాలయంలో అప్పగించాలని అన్నారు. వారం రోజులలోగా నూతన పనులను గుర్తించి కార్యాలయంలో తీర్మానం ప్రతి అందజేయాలని కోరారు. గత సంవత్సరం హరితహారం కింద నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను గుర్తించి వాటి స్థానంలో తిరిగి మొక్కలు నాటించాలని అన్నారు. వాచర్ల సహాయంతో మొక్క చుట్టూ సాసర్ ఫర్మేషన్ చేయించాలని ఆదేశించారు. ప్రతిరోజు కూలీల హాజరు మొబైల్ ద్వారా పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



గ్రూప్ -4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో జులై -1న నిర్వహించే గ్రూప్ -4 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-4 పరీక్షలకు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. జులై -1 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ పేపర్ పరీక్ష ఉంటుందని అన్నారు. జిల్లాలో 29 సెంటర్లలో మొత్తం 7,482మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. లైజనింగ్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లు పరీక్షా కేంద్రాలను ముందస్తుగా సందర్శించి మౌళిక వసతులను సరి చూసుకోవాలన్నారు. పరీక్ష రోజు పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో ఆశ, ఏఎన్ఎంలను ఉంచాలని, పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష నిర్వహణ పటిష్టంగా జరగాలని, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ప్రతి 24మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్, 48మందికి ఇద్దరు ఇన్విజిలేటర్ల ను నియమించాలని, అదనంగా 10శాతం సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తోపాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు ఒరిజినల్ తీసుకొని రావాలన్నారు. 15 నిమిషాల ముందుగా పరీక్ష కేంద్రం గేట్ మూసివేయాలని, ఉదయం జరిగే పరీక్షకు 8 గంటల నుంచి 9.45 గంటల వరకు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 1 గంట నుంచి 2.15 గంటల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతిస్తామని, పరీక్ష కేంద్రం గేటు మూసిన తర్వాత అనుమతించరన్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను పోలీసుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూం నుండి తరలించాలని అన్నారు. పరీక్షకు హాజయ్యేఅభ్యర్థుల హాల్ టికెట్లో ఫోటో ముద్రణ కాకపోయినా, ముద్రణ సరిగా లేకపోయినా గెజిటెడ్ అధికారి అటెస్టెడ్ చేయించి అదనంగా 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒరిజినల్ వ్యాలిడ్ ఫోటో ఐడి కార్డు, హాల్ టికెట్‌లు చూపించి పరీక్షా కేంద్రంకు వెళ్లాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీటింగ్, రూమ్ వారీగా అభ్యర్థుల కేటాయింపు, దివ్యంగులకు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే గదులు కేటాయించాలని, చీఫ్ సూపరిం టెండెంట్ రూమ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు ఎస్పీ శ్రీనివాసులు, చీఫ్ సూపరిం టెండెంట్‌లు, లైజనింగ్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపిఓలు, కలెక్టరేట్ ఏ, సిబ్బంది, పాల్గొన్నారు.

గ్రూప్-4 పరీక్ష సజావుగా నిర్వహించాలి : జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్

నవతెలంగాణ-ములుగు



జిల్లాలో జులై -1న నిర్వహించు గ్రూప్ -4 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ కార్యాలయ ఏవో విజయ భాస్కర్ తో కలిసి పరీక్ష సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మొత్తం 4008మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందుకు గాను 18 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులను చెక్ చేసేందుకు పురుషులకు, మహిళలకు ప్రత్యేకంగా సిబ్బంది ఉండాలన్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను పోలీసుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూం నుండి నిబంధనలు పాటిస్తూ తరలించాలని అన్నారు. గ్రూప్ 4 ప్రశ్నాపత్రాల కవర్‌ను ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు చీఫ్ సూపరింటెండెంట్ సమక్షంలో ఓపెన్ చేయాలని అన్నారు. ముందుగా కలెక్టరేట్ కార్యాల యం చీఫ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, లైజనింగ్ అధికారులు, రూట్ అధికారులు పరీక్ష రోజు చేయవలసిన విధి, విధానాలను క్షుణ్ణంగా వివరించారు. డీఈఓ పానిని, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, డిప్యూటీ తహసిల్దార్లు, ఎంపిఓలు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటిన సిబ్బంది

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పోలీస్ డిపార్ట్ మెంట్, వైద్య ఆరోగ్య సిబ్బంది సమక్షంలో హరితహారంలో భాగంగా బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి ఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌లాల్, సిబ్బంది డాక్టర్లు మనోహర్‌రెడ్డి, జగదీష్, హెల్త్ స్టంట్ సత్య నారాయణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి క్రాస్ రోడ్ వద్ద బుధవారంన్ ఎస్సై-2 భవాని సేన ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈకార్యక్రమం చేపట్టారు. సరియైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు.



ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల పరిధిలోని చెల్పూరు గాంధీనగర్ బసవరాజుపల్లి బుద్దారం, ధర్మరావుపేట, బుర్రరకాయలగూడెం గ్రామాల్లో ముదిరాజుల పెద్దమ్మ తల్లి బోనాల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని కోరారు. ముదిరాజ్ మహాసభ గణపురం మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్, చెల్పూరు సొసైటీ చైర్మన్ నీరటి రాజమల్లు, కుల పెద్దలు బండి తిరుపతి, రాణవేణి కోటేష్, గాంధీనగర్ ఉపసర్పంచ్ పల్లెబోయిన కష్ణంరాజు, కుల పెద్దలు, బాలకష్ణ, పల్లెబోయిన పెద్ద స్వామి, ధర్మరావుపేట ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి, సొసైటీ చైర్మన్ ఆకుల రాజయ్య, ఆకుల రవీందర్, బసరాజు పల్లి సొసైటీ చైర్మన్ కట్ల మల్లయ్య, కుల పెద్దలు కట్ల రవి, కొండాపురం సొసైటీ చైర్మన్ చాడ కిష్ట స్వామి, కుల పెద్దలు మామిడి సారయ్య పాశం చక్రపాణి, బుద్ధారం ముదిరాజ్ మహాసభ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాల రమేష్ , కుల పెద్దలు మాల రవి, మల్లె బోయిన సారంగం, మల్లబోయిన వేణు, బురకాయల గూడెం ఉప సర్పంచ్ మేడి సాయిలు, కుల పెద్దలు పిట్టల సాంబయ్య మునిగాల ముంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనంను పరిశీలన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్‌కి చెందిన భవనంను ఎంపీపీ రాణిబాయిరామారావు బుధవారం పరిశీలించారు. భవనం పైకప్పు దెబ్బ తిన్నదని మరమ్మత్తుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీడీవో రవీంద్రనాథ్‌కు సూచించారు. అంచనాలు సిద్ధం చేయాలని డీఈ సాయిల్‌కు సూచించారు. పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్, అంగన్వాడి టీచర్ సుజాత, తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఆకుదారి రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఆకుదారి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఇప్పటిదాకా పెండింగ్ గౌరవ వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. గ్యాస్ సరఫరా చేయకపోవడం బాధాకరమని, కట్టెల మీద వంట వండడం వర్షాకాలంలో మధ్యాహ్న భోజన కార్మికులకు కత్తిమీద సాము లాంటిదన్నారు. దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలలో వంట వండడానికి డబ్బులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెండింగ్ బిల్లులు, పెండింగ్ జీతాలు, గ్యాస్ సరఫరా, కట్టెల బిల్లులు వెంటనే ఇవ్వకుంటే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అనేక రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులకు ఎంతో కొంత జీతం పెంచి సంతృప్తి పరుస్తుందన్నారు. కానీ మధ్యాహ్న భోజన కార్మికుల విషయంలో ఇప్పటిదాకా పెంచిన జీతం చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కూడా రూ.26వేలు కనీస వేతనంగా నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐడీ కార్డులో ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తుందే తప్ప కార్మికుల మీద పని భారంతోపాటు ఆర్థిక భారాన్ని కూడా మోపుతుందన్నారు. కార్మిక చట్టాలను సవరించి కార్మిక మెడలకు ఉరితాళ్లుగా వేస్తుందని అన్నారు. ఒక కొత్త పరిశ్రమ, ఒక కొత్త ఉద్యోగం కూడా ఇవ్వకపోగా మధ్యాహ్న భోజన స్కీమ్‌ను ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించడం మానుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులంతా సంఘటితం కావాలని , ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల మీద శంఖారావం పూరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రావణ్,మధ్యాహ్న భోజన కార్మికులు కద్రు సంపూర్ణ,పిల్లి ఓదెక్క, స్వర్ణలత, కొమరమ్మ, ఐలమ్మ, లక్ష్మి, కే రజిని తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్ష విజయవంతం చేయాలి

వైయస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి



సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 30 న జిల్లా కేంద్రంలో జరిగే నిరాహార దీక్షలు విజయవంతం చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సింగరేణి కంపెనీలో పని చేస్తున్న వేలాది మంది మంది కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సకాలంలో జరగాల్సిన సింగరేణి ఎన్నికల ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకంలో మెడికల్ దందాపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని మారుపేరుతో పని చేస్తున్న కార్మికులకి ఉద్యోగ అవకాశాల్లో వెసులుబాటు కల్పించాలన్నారు. యువతకి ఉద్యోగ ఉపాధి కల్పించడం లేదని భూపాలపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలో సింగరేణి ఆధారిత పరిశ్రమలను తీసుకో రావడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మిక క్వాటర్స్‌లలో అసౌకర్యాలని సింగరేణి అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. కృష్ణ కాలనీ, సుభాష్ కాలనీ, కారల్ మార్క్స్ కాలనీలో సింగరేణి ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేయడం జరుగుతుందన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఉన్న సింగరేణి కార్మికులు, యువత హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోహన్, మధుకర్ రెడ్డి,సుదర్శన్, రమేష్, ప్రశాంత్, కిరణ్, సుధీర్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

పఠనోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ-ములుగు



ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పఠనోత్సవం (రీడ్ క్యాంపెయిన్) కార్యక్రమాన్ని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. మన ఊరు మనబడి పథకంలో ఎంపిక చేయబడిన 15 ప్రాథమికోన్నత పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు 74 పుస్తకాలు, 33 ఉన్నత పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు 120 గ్రంథాలయ పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు ఉపాధ్యాయులు తన సబ్జెక్టుకు సంబంధించిన అంశాన్ని విద్యార్థులతో పది నిమిషాలు బాహ్య పఠనం చేయించాలన్నారు.

విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ను ఆధునికరించాలి

2023-24 విద్యా సంవత్సరంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో అడ్మిషన్లను విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్‌లు ఆధునికరించాలని, బడిబాట రెండో దఫా కార్యక్రమంలో అడ్మిషన్లను పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లతో విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్డేషన్ పై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆవాస ప్రాంతంలో ఉన్న ప్రతి బడి ఈడు పిల్లవాడు బడిలో ఉండేలా చూడాలని, బడి బయట పిల్లలు ఎవరైనా ఉన్నట్లయితే గుర్తించి స్థానిక ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో చేర్పించాలని సూచించారు. సిఆర్పిలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు విధిగా ప్రతి పిల్లవాడు వారి ఆవాస ప్రాంతం నుండి ఏ పాఠశాలలో చదువుతున్నాడో అవగాహన కలిగి ఉండాలని అ న్నారు. జూలై మొదటి వారంలో వీఈఆర్ ఆధునీకరణ పై ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సంబంధిత సీఆర్పీల సహకారంతో రెండవ దఫా బడిబాటను విజయవంతంగా నిర్వహిస్తూ, బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేరించాలన్నారు. విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను నవీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్ రెడ్డి, రాజు, సాంబయ్య, డీఎస్ఓ జయదేవ్, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాసులు, దివాకర్, సురేందర్, వెంకటేశ్వర్లు, అన్ని మండలాల డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



గృహలక్ష్మి పథకం కింద

రూ.5లక్షలు ఇవ్వాలి

30న తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండీ దావూద్

నవతెలంగాణ-వాజేడు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకానికి రూ.3లక్షలు ప్రకటించటం విడ్డూరంగా ఉందని, ప్రభుత్వం కడితే రూ.5లక్షలు, పేదలు కట్టుకుంటే రూ.3లక్షలు ఇస్తామనటం, పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రేమ అర్థం అవుతుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండీ దావుద్ అన్నారు.మండల కేంద్రం లోని పెనుగోలు కాలనీ, వాజెడు, నాగారం, జంగాలపల్లి గ్రామాలలో బుధవరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో దావుద్ మాట్లాడారు. రూ.3లక్షలతో ఇంటి నిర్మాణం ఎలా జరుగుతుందని అన్నారు. ఇంటి జాగా లేని వాళ్లకు ఇంటిజాగా ఇచ్చి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని, ఈ నెల 30న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పేద ప్రజలను సమీకరించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని కోరారు.



తాడిచెర్ల ఓసీపీలో మెగా ప్లాంటేషన్

నవతెలంగాణ-మల్హర్ రావు

పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసిపి బ్లాక్-1లో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో 15 వేల మొక్కలు నాటే లక్ష్యంగా బుధవారం మెగా ప్లాంటేషన్ చేపట్టారు. ఓసీపీ మానేరు ఆవరణలో 5వేల మొక్కలు నాటినట్లు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి తెలిపారు. హరితహారంలో భాగంగా ప్రతి సంవత్సరం మొక్కలు నాటుతున్నట్లుగా తెలిపారు. ఓసీపీలో నాటిన ప్రతి మొక్కకు సంరక్షణ చర్యలు చేపట్టి కాపాడుతామన్నారు. ఏమార్ పీఆర్ఓ మల్లేష్, ఏఎమ్మార్ కార్మికులు పాల్గొన్నారు.



మాజీ మావోయిస్టు నాయకుడు మృతి

జడ్పీటీసి పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల



గుండెపోటుతో మాజీ మావోయిస్టు నాయకుడు చింత నిప్పుల దశరథం బుధవారం మృతిచెందాడు. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు నాయకుడు చింతనిప్పుల దశరతం గుండె పోటుతో మరణించాడు. గతంలో దశరథం మావో యిస్టు పార్టీలో 15 ఏళ్లుగా పనిచేసే పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి శాంతి నగర్ శివారులో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొని కొనసాగిస్తున్నాడు. ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అతని ఇల్లు దగ్ధమైంది బుధ వారం ఉదయం హఠాత్తుగా గుండెపోటుతో ఆయ న మృతిచెందాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకు న్న జడ్పీటిసి గొర్రె సాగర్ ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కైలాపూర్ సర్పంచ్ చింతల శ్వేత సుమన్, మండల రైతు బంధు కోఆర్డినేటర్ మడికొండ రవీందర్‌రావు మాజీ సర్పంచ్ కసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు చింతల సదానందం, రాజు పాల్గొన్నారు.

ఈనెల 30న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా



నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 30న ములుగు రోడ్డులో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనునట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. వరుణ్ మోటార్స్ కంపెనీలో బెంగళూరు, హైదరాబాదులో పనిచేసేందుకు ట్రైనీటెక్నీషియన్స్, ట్రైనీ సర్వీస్ అడ్వైజర్ ,సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సి, ఐటిఐ బీటెక్, డిగ్రీ, ఎంబీఏ చదివి 18-24 ఏళ్ల లోపు నిరుద్యోగులు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి రూ.12 వేల నుంచి రూ.20వేల వరకు వేతనం ఇస్తారని అర్హత, ఆసక్తిగల యువత విద్యారతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల30న ఉదయం 11 గంటలకు జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరారు .వివరాలకు 98488 95937 సంప్రదించాలని డిఈఓ మల్లయ్య తెలిపారు.

కూచిపూడి నృత్యంలో భ్రమర గిన్నీస్ బుక్ రికార్డ్



నవతెలంగాణ-ఐనవోలు

ఒంటిమామిడి పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల కార్పొరేట్ విద్యకు ధీటుగానే కాకుండా అరుదైన రికార్డులను సొంతం చేసుకోవడంలో కూడా ముందుంది. పాఠశాలలో మొద టి సంవత్సరం చదువుతున్న భ్రమర అరుదైన ఘనతను సాధిం చింది. కూచిపూడి నృత్యంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో పేరు నమోదు చేసుకుంది. తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించి, ఆనందం వ్యక్తం చేశారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎంసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్రవ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ కోసం ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల లో బుధవారం ఎంసెట్ కౌన్సిలింగ్‌ను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ అడ్మిషన్ స్లిప్పును అందజేశారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎంసెట్ కౌన్సిలింగ్ ప్రక్రియ జూలై 4 వరకు నిర్వహించబడుతుందన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యే విద్యార్థులు ముందుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కౌన్సెలింగ్ సెంటర్‌కు హాజరుకావాలకోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సహాయక రిజిస్టర్ డాక్టర్ నరసింహారావు, డాక్టర్ సుధీర్ డాక్టర్ రెహమాన్ డాక్టర్ నహీదా, డాక్టర్ శ్రీలత, డాక్టర్ మాధవి పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కారించాలి



నవతెలంగాణ-వరంగల్

పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించా లని పెన్షనర్స్ జేఏసీకో-ఆర్డినేటర్ వెలిశోజు రామమనోహర్ అన్నారు. పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులపై నగదురహిత వైద్యం అందించాలన్నారు. ప్రతి జిల్లాలో రెండు వెల్ నెస్ సెంటర్‌లు ఏర్పాటు చేసి డాక్టర్లు, మందులను అందుబాటులో ఉంచాలని, ప్రతి నెలా 1న పెన్షన్లు నేరుగా బ్యాంకులో జమ చేయాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ లు మంజూరు చేసి, పెన్షనరీ ప్రయోజనాలు కల్పించాలని, పీఆర్‌సీ గడువు ముగుస్తున్నందున జూలై 2023 నుండి పీఆర్‌సీ ప్రకటించి, ఐఆర్ మంజూరుచేయాలని, కముటేషన్ పీరియడ్‌ను 15 ఏళ్ల నుండి12ఏళ్ళకు తగ్గించాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల డిమాండ్‌లతో కూడిన ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. జేఏసీ సభ్య సంఘాల జిల్లా బాధ్యులు కర్రు సుధీర్ బాబు, ఎస్.రాజయ్య, ఎస్.సదానం దం, టీ.వీరయ్య, ఎస్.లక్ష్మీ నారాయణ,నాగపురీ సారయ్య, జె సత్యనాధ, టీ.కృష్ణస్వామి, ఎం.వెంగల్‌రెడ్డి పాల్గొన్నారు.

లీగల్ సెల్ కార్యదర్శిని ఆశ్రయించిన గవిచర్ల గ్రామస్తులు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన సుమారు 40 మంది రైతులు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జే.ఉపేందర్ రావును బుధవారం కలిసి, తమ గోడును వివరించారు. వివరాలలోకి వెళితే గవిచర్ల ఎస్సీకాలనీ నుండి ఉప్పుకుంట కట్ట మీద నుండి సింగంకుంట, వెంగాయయకుంట వైపు గల వ్యవసాయ భూములకు వెళ్ళుటకు గత 80 ఏళ్ల నుండి ఉన్న దారిని వేల్పుల మోహన్, గూడ సుదర్శన్‌లు ఈ దారిని ధ్వంసం చేసి, రైతులను వ్యవసాయ భూములకు వెళ్లకుండా దారిని మూసివేసి, కనీలు పాతి దారిని పూర్తిగా ఆక్రమించుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామంలోని రైతులు వ్యవసాయ భూములకు చేరుకోకుండా నానా అవస్థలు పడుతున్నామని వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి న్యాయమూర్తి స్పందించివరంగల్ జిల్లా కలెక్టర్ కు సమాచారం అందించి తప్పకుండా న్యాయం జరిగేలా సహాయపడతామని న్యాయమూర్తి హామీ ఇచ్చారు.

మహిళలు కంపోస్టు తయారీలో మెలుకువలు నేర్చుకోవాలి

ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

నగరంలోని మహిళలు కంపోస్టు తయారీలో మెలుకువ లు నేర్చుకొని వరంగల్ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దాలని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఏకశిలా పట్టణ సమాఖ్య, ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం జీడబ్ల్యుఎంసీ 7వ డివిజన్ పరిధిలోని నారాయణ అపార్ట్‌మెంట్‌లో కంపోస్టు యూనిట్ నిర్మాణం చేశారు. ప్రధానంగా ప్రేరణ ఫౌండేషన్ ప్రతినిధులు పెల్లి ఉపేందర్ రెడ్డి, బూర రామచందర్, ఆర్తి సంపత్ కుమార్ మరియు ఏకశిలా మహిళా సమైక్య ప్రతినిధులు స్వర్ణ స్వప్న శోభ రాణి కంపోస్టు తయారీలోని మెలకువలు మహిళలందరికీ, అపార్ట్మెంట్ వాసులందరికీ వివరించారు. గతంలో పోలీస్‌హెడ్‌క్వార్టర్‌లో,హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈడీపీ కంపోస్టులు తయారీని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోజమాన్లో నవనీత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-నెక్కొండ

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ అన్నారు. రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ పర్యవేక్షిజర్, సూపరింటెండెంట్ జానకిదేవిలకు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా జీపీ కార్మిక యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని కేటగిరి వైజ్ గా జీతాలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి పర్మినెంట్ చేయాలని, వేతనాలు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి పీఆర్సీలో నిర్ణయించిన కనిస వేతనము రూ.19 వేలు చెల్లించాలని కారోబార్ , బిల్‌కలెక్టర్ ప్రత్యేక స్టేటస్‌కలిగించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చామన్నారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించని పక్షం లో సమ్మెకు వెళ్తామని చెప్పిన ముఖ్యమంత్రి పేడ చెవి నా పెట్టారని తప్పని పరిస్థితుల్లో జూలై 5 నాటికి చర్యలకు పిలిచి పరిష్కారం చూపకపోతే జులై 6 తేదీ నుండి జెసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపం చా యతీ కార్మికులు సమ్మెకు వెళ్ళవలసి వస్తుందని ప్రజలకు కలిగే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఇదునురి సాయిలు కోశాధికారి బర్ల రాజు మదర్ శ్రీను రాజు కష్ణ హేమా సంతోష్ రాకేష్ నాగేష్ హరీష్ తదితరులు గ్రా మ పం చా య తీ సిబ్బందిలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

టీఏటీహెచ్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ యూనియన్ (సిఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.విజయలక్ష్మీ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త జీపుజాతకు పెద్దఎత్తున స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26వేలు చెల్లించాలని, ఈఎస్ఐ, పెన్షన్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాడ్యుటీ చెల్లించాలని, రాష్ట్రంలో ఉన్నపెండింగ్ సమస్యలన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చే స్తూ రాష్ట్రవ్యాప్త జీపుజాతలో భాగంగా హనుమకొండలోని హరిత హోటల్‌లో అంగన్‌వాడీ యూనియన్ గౌరవ అధ్యక్షులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో ప్రతి సంవత్సరము ఐసిడిఎస్ కు నిధులను తగ్గిస్తూ నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆమె విమర్శించారు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మినీటీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించాలని హెల్పర్లకి వేతనాలు పెంచాలని ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గ్రాట్యూటీ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీఏ డీఏలు పెద్ద ఎత్తున బకాయిలు ఉన్నాయని సెంటర్లకు ఇవ్వాల్సిన కిరాయిలు కూడా ఇప్పటివరకు ప్రభుత్వం విడుదల చేయడం లేదని తక్షణమే బకాయిలను విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, రాష్ట్రకమిటీ సభ్యురాలు కాసు మాధవి, అంగన్వాడి యూనియన్ నాయకులు సునీత, వెంకటమ్మ, సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ బోట్ల చక్రపాణి, వేల్పుల సారంగపాణి, రజిత, రమాదేవి, రాజేశ్వరి జమున, శోభారాణి ,నిర్మల, నీరజ, శ్రీలేఖ, విజయ,సమ్మక్క,విమలతోపాటు పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలి

రిటైర్డ్ ప్రొఫెసర్ మరిగంటి యాదగిరిచార్యులు



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని రిటైర్డ్ ప్రొఫెసర్ మరిగంటి యాదగిరి చార్యులు అన్నారు. బుధవారం అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోఏకశిలాపార్కు వద్ద నిరహార దీక్ష ప్రారంభించారు. ఈ దీక్ష ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రొఫెసర్ మరిగంటి యాదగిరిచార్యులు, ప్రైవేట్ లెక్చరర్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాస్‌గౌడ్‌లు పూలమాల వేసి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను కషాయీకరణ చేయడం కోసమే కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానాన్ని తీసుకురావడానికి పూనుకొన్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని దానిని తిప్పి కొట్టడానికి విద్యార్థి లోకంఒకటై ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు విద్యార్థుల్లోకానికి పిలుపునిచ్చారు.ఏఐఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ 2009 సంవత్సరంలో తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజులో 25శాతం ఫీజు రాయితీ , జర్నలిస్టుల పిల్లలకి 50 శాతం ఫీజు మాఫీ కల్పించాలనిఎలాంటి అనుమతి లేకుండా అడ్మిషన్ తీసుకొని పాఠశాలలు నడిపిస్తున్నటు వంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని అదే విధంగా ప్రైవేట్ పాఠశాలల్లోబుక్స్‌స్టాల్స్‌ను నియంత్రించి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి కనీస అవసరాలైనమరుగుదొడ్లు మంచినీరు బెంచీలు కరెంటు తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నాన్ టీచింగ్, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేసామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీక్ష శిబిరానికి పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బొక్కల నరసింహరావు, కాకతీయ యూనివర్సిటీ ఉద్యమకారులు డాక్టర్ మద వీరస్వామి, సుధాకర్, ఆర్ఎంపీ, పిఎంపీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్ర రవిందర్, హనుమకొండ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ చల్ల శ్రీనివాస్ దీక్షను ఉద్దేశించి మాట్లాడి సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో ఏఐఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు ,రాష్ట్ర నాయకులూ కన్నం సందీప్, హనుమకొండ జిల్లాబాధ్యులు గాయిరామ్, వరంగల్ గర్ల్స్ కన్వీనర్ గానిపాక బిందు, జిల్లానాయకులు కల్లేపల్లిరాకేష్,సంకినేని సాయికిరణ్, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రచ్చకెక్కిన పంతులమ్మల పంచాయతీ



రెండేళ్లుగా పీఎస్ బాలుర, బాలికల హెచ్‌ఎంల మధ్య కొనసాగుతున్న గొడవ

అధికారులు పంచాయతీ చేసినా ఫలితం శూన్యం

సమస్య పరిష్కరించాలని పాఠశాలకు తాళం వేసిన సర్పంచ్



నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు గత రెండేళ్ల నుండి విద్యార్థుల ఎదుట గొడవ పడుతున్నారు. సర్పంచ్, అధికారులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యుల సమక్షంలో పలుమార్లు పంచాయతీ చేసి ఉపాధ్యాయులకు సర్ది చెప్పినప్పటికీ, వారి మధ్య సయోధ్య కుదురటం లేదు. విద్యార్థులకు విద్యను అందించాలని,ఉపాధ్యాయుల మధ్య పంచాయతీ పరిష్కారం కావాలని బుధవారం స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి పాఠశాలకు తాళం వేయడంతో ఈ విషయం రచ్చ కెక్కింది. వివరాల్లోకి వెళితే మండలంలోని పెద్దకోడపాక ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాలల భవనాలువేరువేరుగా ఉండగా, 2016 లో బాలుర పాఠశాల ప్రాంగణంలోకి తరగతులను మార్చారు.అప్పటినుండి విద్యార్థులకు కో-ఎడ్యుకేషన్‌తో విద్యను అందిస్తున్నారు. ప్రస్తుతం బాలికల పాఠశాల హెచ్‌ఎం మంద శశికళ, ఉపాధ్యాయుడు రఘు, బాలుర పాఠశాల ఇన్చార్జి హెచ్‌ఎం అంబాల చంద్రకళ విధులు నిర్వర్తిస్తున్నారు. ఉపాధ్యాయులు శశికళ, చంద్రకళ మధ్య గత రెండేళ్ల నుండి గొడవ కొనసాగుతుంది. ఈ విషయమై స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి పలుమార్లు పంచాయతీ నిర్వహించారు. అయినప్పటికీ వారి మధ్య గొడవ సద్దుమనగకపోవడంతో, ఎంఈఓ రమాదేవి, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సమక్షంలో పంచాయతీ నిర్వహించగా, అధికారు లు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. అయినప్పటికీ వారు తీరుమార్చుకోక పోవడంతో మండలసభలో సర్పంచ్ ప్రకాష్‌రెడ్డి ఈ సమస్యను లేవనెత్తినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు.

సోమవారం బాలికల పిఎస్ హెచ్‌ఎం శశికళ విద్యార్థులను పాతబాలికల పాఠశాలలోకి తీసుకెళ్లి విద్యను బోధించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ ప్రకాష్ రెడ్డి మంగళవారం పాఠశాలకు వెళ్లి ఎంఈఓ, ఎస్ఎంసి చైర్మన్ అనుమతులు లేకుండా, విద్యార్థులకు మౌలిక వసతులు లేకుండా పాతపాఠశాలలో తరగతులు ఏ విధంగా నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. గతంలో 105 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు, బడిబాట కార్యక్రమాలు నిర్వహించకుండా గొడవలు పడుతూ విద్యార్థుల నమోదు శాతాన్ని పడిపోయేలా చేసి, పాఠశాల పేరును చెడగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువురి హెచ్‌ఎంల పంచాయతీ తేల్చుకొని రావాలని, పాఠశాలకు తాళం వేస్తానని వెళ్లిపోయారు. బుధవారం ఉదయం 9 గంటలకు ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ తాళం వేశారు. విద్యార్థులు పాఠశాలకు రాగా వారిని ఉన్నత పాఠశాలకు పంపించి తరగతులను ఉపాధ్యాయులతో నిర్వహించారు. పాఠశాలకు తాళం వేశారన్న సమాచారం తెలియడంతో ఇన్చార్జి ఎంఈఓ రమాదేవి, ఎస్ఎంసి చైర్మన్లు మంద శంకర్, కోగిల జగన్, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయుల పంచాయతీపై చర్చించారు. చివరికి ప్రస్తుతం పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించి, కొత్త ఉపాధ్యాయులను నియమించాలని తీర్మానంచేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని కొత్త ఉపా ధ్యాయులను నియమించాలని డిఇఓ అబ్దుల్‌హైకి వినతి పత్రం సమర్పించనున్నట్లు సర్పంచ్ తెలిపారు.

విద్యాబుద్ధులు బోధించాల్సిన ఉపాధ్యాయులే రెండు ఏండ్లుగా గొడవ పడుతూ ఉండడం, సమస్య పరిష్కారం కావాలని సర్పంచ్ ప్రకాష్ రెడ్డి పాఠశాలకు తాళం వేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. పాఠశాలకుతాళం వేయడంతో ఉపాధ్యాయుల గొడవ వెలుగు చూసినట్లు ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

ఎస్సీ వర్గీకరణ చేయని పార్టీలు మాదిగలకు శత్రువులే

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్‌మాదిగ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

అధికారం ఉండి ఎస్సీ వర్గీకరణ చేయని పార్టీలు మాదిగలకు శత్రువులేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్‌మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బొంకూరి వంశీ మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశం న్యాయమైనదని సమాజం యావత్తు అంగీకరిస్తుందని అయితే అందరు న్యాయమైన పరిష్కారం జరగని ఏకైక సమస్య ఎస్సీ వర్గీకరణ మాత్రమే అని అన్నారు. ఈ దేశ, రాష్ట్ర పాలకుల నీచమైన విధానాలకు అద్దంపడుతుందన్నారు. ప్రస్తుతం దేశంలో పరిష్కారం జరగాల్సిన సమస్యల్లో ప్రప్రథమ స్థానంలో ఎస్సీ వర్గీకరణ ఉంటుందన్నారు. ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీ కరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.వర్గీకరణ కోసం దేశంలో సుదీర్ఘమైన రాజీలేని పోరాటం మాదిగజాతి కొనసాగిస్తుందన్నారు. వర్షాకాల పార్లమెంట్ సమవేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత సాధించుకోవడానికి మాదిగ ప్రజలంతా మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగా జూన్ 30 వ తేదీన పరకాల పట్టణంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ జిల్లా మహాసభ ఏర్పాటు చేస్తున్నామని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగారపు శ్రీనివాస్, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ నలిమల నాగరాజు, జిల్లా నాయకులు, మాట్లా వెంకటస్వామి,తాళ్లపెల్లి మధు , జిల్లా నాయకులు, ఈసంపెల్లి రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, కాడర్ల నవీన్‌చారి, నాయకులు మైస ప్రశాంత్ మాదిగ, బోంకురి యాదగిరి మాదిగ, మిట్ట పల్లి నవీన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎం ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో గల ప్రభుత్వ గిరిజనసంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రీ మెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌లో పనిచేయడానికి 2023-24 విద్యా సంవత్సరానికి 12 ఏఎన్‌ఎం ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. బాలికల సంస్థలకు మహిళ ఏఎన్‌ఎంలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు ఆసక్తిఅర్హత గల అభ్యర్థులు https://tsobmms.cgg.gov.in ఆన్‌లైన్‌లో జూలై13లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని వారి కార్యాలయం వరంగల్ సంప్రదించాలని కోరారు. ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు పోస్టులు అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన ఏఎన్‌ఎం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి వయసు 18 ఏళ్ల నుండి 44 ఏళ్లలోపు అర్హత, అనుభవం అవసరం అని, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల లేదా దానికి సమానమైన 18 నెలల ఏఎన్‌ఎం శిక్షణతో ఎస్ఎస్‌సీ, ఇంటర్, టీడబ్ల్యు విద్యాసంస్థల్లో అనుభవం కోసం 20శాతం, వేయిటేజ్, ప్రతి సంవత్సరం 5 శాతం వెయిటజ్ , నాలుగు సంవత్సరాల వరకు అనుభవం, ఎంపిక ప్రమాణాలు, అర్హత పరీక్ష, విద్యాసంస్థల్లో మెరిట్ మార్కులు టీటీడబ్ల్యుడీలో అనుభవానికి వెయిటేజీ, నెలకు వేతనం రూ.22,750 లు అందజేస్తామని కలెక్టర్‌పేర్కొన్నారు. మిగతా వివరాల కోసం 9652369090 సంప్రదించాలని కోరారు.

యూపీఎస్‌సీ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీస్ పరీక్షలు ప్రిలిమ్స్, మెయిన్స్‌ఇంటర్వ్యూ 2024 కొరకు ఎస్టీ ఎస్సీ బీసీ అభ్యర్థులకు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో గల గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గ్రేట్ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ క్రిస్టినా జడ్‌చోగ్త కోరారు. అభ్యర్థులను ఎటెక్టివ్ టైపు ఆటిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కుటుంబ వార్షిక ఆదాయం రూ.3లక్షలమించరాదు. అభ్యర్థులు http://studycircle.cgg. gov. in లో ఈనెల 9 నుండి జూలై 8 వరకు ఆన్లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ఆన్లైన్‌అప్లికేషన్ సూచనలు http://studcircle.cgg.gov.in, http://twd. telangana.gon.in వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని మరిన్ని వివరాల కోసం 6281766534 నెంబర్‌లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటలకు సంప్రదించగలరనీ కోరారు.

శ్రమకు స్వస్తిమేధస్సుకు శక్తి

ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ అడ్లూరి నరసింహమూర్తి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గణితములోని మెలకువలను సులభతరంగా అభ్యసించడానికి శ్రమలేకుండా గణిత శాస్త్రాన్ని నేర్చుకోవచ్చని డాక్టర్ అడ్లూరి నరసింహమూర్తి తెలిపారు. బుధవారం హనుమకొండచౌరస్తా బ్రాహ్మణవాడలో విద్యానికేతన్ హైస్కూల్లో (మాస్టర్‌వికాస్‌హైస్కూల్) అష్టావధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో గణితశాస్త్రంపై భయాన్ని తొలగించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన తెలిపారు. గడచిన ఐదారు నెలల నుండి 25హై స్కూల్‌లకు పైగా ఈ గణిత అష్టావధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జలధి గణిత మిత్రమండలి సంస్థ ను 2010 లో స్థాపించినట్లు దాని ద్వారానే నేటివరకు 227 గణిత కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 23 జిల్లాల గణిత శాస్త్ర అధ్యాపకులు కలిసి ఉపాధ్యాయులను విద్యార్థులను ఉత్తేజపరుస్తున్నట్లు ఆయన వివరించారు. తాను ఉద్యోగ విరమణ పొంది ఏడు సంవత్సరాలు గడుస్తున్న తనకు సహకరిస్తున్న మిత్రమండలి సభ్యులు అధ్యాపకులు జిల్లా అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ హై స్కూల్ చైర్మన్ షణ్ముఖ, ప్రధానోపాధ్యాయురాలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువు తూము పరిశీలించిన కౌన్సిల్



నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని పెద్దచెరువు తూము షట్టర్ మరమ్మత్తుకు గురి కావడంతో బుధవారం రైతుల కోరిక మేరకు మున్సిపల్ చైర్మన్ అనిత రామకృష్ణ పాలకవర్గంతో తూమును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో తూముకు వెంటనే మరమ్మ తులు చేపట్టాలన్నారు.రాబోయేది వర్షాకాలంవర్షాలు ఎక్కువవస్తే చెరువులు నిం డుతాయి తూముకు మరమ్మత్తు చేయడం కష్టమవుతుందని వెంటనే అధికారులు దగ్గరుండి తూము మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషు, ఇరిగేషన్‌శాఖ డీఈ శ్రీనివాస్, ఏఈ విన్సెంట్ బాబు, పాలకవర్గం, తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్లు గర్భిణీలకు వరం



నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ గర్భిణీలకు రక్తహీనత, పౌష్టికాహారత లోపాల ను నివారించడానికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లుఅందజేస్తున్నారని, ఇది గర్భిణీలకు వరమని సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడపాకలోని పల్లె దావఖానలో బుధవారం ప్రభుత్వ నుండి పంపిణీ చేసిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను సర్పంచ్ ప్రకాశ్ రెడ్డి గర్భిణీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశుసంరక్షణకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు.రూ.50కోట్లతో 1,25,000మందికి న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏఎన్‌ఎం రోజిలిన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత, ఆర్ఐ శరత్‌కుమార్, అంగన్వాడీ టీచర్లు, ఆశలు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్, ఫార్మసీ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్, ఫార్మసీ ప్రవేశ ప్రక్రి యను బుధవారం ప్రారంభమైంది. ప్రభుత్వపాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఆప్షన్ల నమోదు ను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈనెల 28 నుండి జూలై 6 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈనెల28 నుండి వచ్చేనెల 8 వరకు ఆన్లైన్లో ఆప్షన్లు నమోదు చేసుకోవా లని, ఆప్షన్ల నమోదులో చాలా జాగ్రత్త వహించాలన్నారు. మొదటి ఫేస్‌వారికి జులై12న అలాట్మెంట్ అవుతుందనీ, ఆ రోజు నుండి జూలై 19 వరకు ఫీజు కట్టి సెల్ఫ్‌రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు. మరొక మంచి ఆప్షన్ కొరకు,మొత్తానికి సీటు రాని వారు కూడా జులై 21 వరకు రెండో ఫేస్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, వెంకన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహాన్ని పునఃస్థాపించాలి : రజక వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలువీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే నెలకొల్పాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదునూరి మదర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసంవెట్టి చాకిరి విముక్తి కోసం వి రోచితంగా పోరాటం చేసిన దీరవనిత ఐలమ్మ అని వారన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఐలమ్మ విగ్రహాన్ని తొలగించి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారని వారు తెలిపారు. గతంలో ప్రజా సంఘాలు సహా సిపిఎంతో కలిసి తిరిగి ఐలమ్మ విగ్రహం తిరిగి స్థాపించాలని ఆందోళన చేయగా గ్రామపంచాయతీ వారు నెల రోజుల్లో తిరిగి ప్రతిష్ట చేస్తాం అనిచెప్పి నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం అంతర్వే ఏమిటని వారు ప్రశ్నించారు. మండల కేంద్రంలోని అమరవీరుల విగ్రహాలను తొలగించడం రాజకీయ కుట్రలో భాగమని వారు అభిప్రాయపడ్డారు. కార్మికుల కర్షకుల అట్టడుగు వర్గాల ప్రయోజనం కొరకు ఐలమ్మ విగ్రహంతిరిగి ప్రతిష్ఠించాలనిడిమాండ్ చేశారు.లేకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలి

నవతెలంగాణ-గార్ల



వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు పాత రుణాలు మంజూరు చేసి కొత్త రుణాలు అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రైతులకు రుణాలు మంజూరు చేయాలని సిపిఐ అధ్వర్యంలో స్థానిక ఎస్‌బిఐ బ్యాంకు ఎదుట గురువారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సియం కేసీఆర్ ఎన్నికల సందర్భంగా ఏకకాలంలో లక్ష రూపాయల రుణాలు మాఫీ చేస్తామని చెప్పారని ఇంత వరకు పూర్తి స్థాయిలో రైతులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రైతు బంధు ఇస్తున్నామనే ధీమాతో రైతులకు రుణాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుండటంతో పంటల పెట్టుబడి కి అధిక వడ్డీ లకు అప్పులు తెచ్చుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఈ కార్యక్రమం లో నాయకులు జె.వెంకన్న,రమేష్, రైతులు తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి గ్రామంలో కాను గంటి, కాంగ్రేసు పార్టీ ప్రధాన కార్యదర్శి, బ్లాక్ అధ్యక్షులు, తల్లి మరణించారు.విషయం తెలుసుకున్న టిపిసిసి ఉపాఅధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, ఫోరెడ్డి మల్లారెడ్డి, గుగ్గిల నర్సయ్య వారి కుటుంబాలను బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వీరి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు మన్నె యాదవరెడ్డి, కొత్త పల్లి అధ్యక్షులు జనగామ ఉపేందర్, బాలు,మధు, ఆంజనేయులు, పరశురామ్ చిన సందీప్, రమేష్, శ్రీకాంత్, సోమయ్య, సత్తయ్య, అంజయ్య, మల్లేష్, రజనీకాంత్, వెంకట్రెడ్డి, ఉపేందర్, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

ఇంటింటికి బీజేపీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-నర్మెట్ట

బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్‌ఆధ్వర్యంలో నర్మెట్ట మండల కేంద్రంలోని అమ్మాపురం,డిసి తండా, మనుబోతుల తండాలలోలి మహాజాన్ సంపర్క్ యోజనలిలో భాగంగా 9 సంవత్సరాల లిశ్రీనరేంద్ర మోడీలి గారి సంక్షేమ పథకాలను ఇంటింటా తిరిగి ప్రజలకు వివరించి పాంప్లెట్స్,డోర్ స్టిక్కర్స్ ,అతికించి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతుగా 9090902024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పియడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ పేదలు,అనగారిన వర్గాలకు గౌరవం కోసం మహిళా సాధికారత కోసం స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా 11.76 కోట్ల టాయిలెట్లు నిర్మించారు నరేంద్ర మోడీ నరేంద్రమోదీ ప్రభుత్వం అని అన్నారు.కోవిడ్ సమయంలో మహిళలకు 20 కోట్ల పైన ఆర్థిక సాయం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో పసల్ బీమా యోజన అమలు చేయకపోవడం వల్ల రైతులకు రావలసిన నష్టపరిహారం రావట్లేదు. మార్చ్ నెలలో జరిగిన పంట నష్ట పరిహారం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు చెల్లించలేదు.రైతులకు పెన్షన్ తీసుకునే అవకాశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలి. జీవన్ జ్యోతి యోజన, సుకన్య సమద్ధి యోజన, సురక్ష బీమా యోజన, లాంటి ఎన్నో సామాజిక భద్రత బీమా పథకాలు తీసుకువచ్చి ప్రజలకు అండగా ఉంది. నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం అని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి గ్రామపంచాయతీ అభివద్ధికి 90% నిధులు అందిస్తున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిది అని అన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారుఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగం ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, సిద్దిపేట బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మనోజ్,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు సాయినాథ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ మోహన్ భాష, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అవినాష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీనివాస్, గ్రామ బూత్ అధ్యక్షులు కొమురెల్లి, శ్రీధర్, నరేష్, చంద్రారెడ్డి, కిరణ్, రాజు, రాములు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

మాణిక్యపురంలో ఈసారి గెలిచే పార్టీ బీజేపీయే

నవతెలంగాణ-లింగాలఘనపురం

మాణిక్యపురంలో ఈసారి గెలిచే పార్టీ బిజెపి దేనని బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ దూసరి విజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలం లోని మాణిక్యపురం గ్రామంలో బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలను ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ దూసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందని రాష్ట్రంలో నేషనల్ హైవేస్‌కి రోడ్ల కోసం ఒక లక్ష ఐదు వేలు కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో బూత్ కమిటీ మాజీ అధ్యక్షులు వడగన్ రాజేష్, బీజేవైఎం మండల కార్యదర్శి ప్రశాంత్, యువ మోర్చా గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వడగం హరీష్, ఏదుల ఉపేందర్, బిజెపి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బడికె కరుణాకర్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్, యువ మోర్చా కార్యదర్శి అజయ్ రెడ్డి, అనిల్, కర్ణాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

నవతెలంగాణ-లింగాలగణపురం

బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని టిపిసిసి ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య అన్నారు. బుధవారం మండలం లోనినేలపోగుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆన్లైన్ యూత్ కాంపిటీషన్ కార్యక్రమం నిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగాతెలంగాణ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షులుదొమ్మాటి సాంబయ్య, జిల్లా నాయకులు లింగాల గణపురం జడ్పిటిసి కాంటెస్ట్ అభ్యర్థి పోరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రుపేద ప్రజల సమస్యలు గాలికి వదిలేసి ఎన్నికల్లో ఓటు కోసం మాయాల మా రరి గ్యారడి చేస్తూ పబ్బం గడుస్తున్నారని విమర్శించారు.దళితులకు మూడెకరా ల భూమి ఎక్కడ, డబుల్ బెడ్ రూమ్ లేవి, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పన ఎక్కడ ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేరబుడ్డి ఆగా రెడ్డి, నేలపోగుల ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ జిల్లా ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు రఘునాథపల్లి మండల సీనియర్ నాయకులు రామ్మూర్తి ,జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, కడారి చిన్న నాగేష్ , గోనెల ఎల్లన్న, పోలేపల్లి సంపత్ రెడ్డి, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నాగబండి సంతోష్ , వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మన్నె యాదవ రెడ్డి , కొత్త పెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం ఉపేందర్, నేలపోగుల సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య రేగు ఐలయ్య ,మైల ఉప్పలయ్య, గుగ్గిళ్ళ రామచంద్రం ,జోగు మల్లయ్య, మైల అబ్బాయ్య సులుగూరి ఐలయ్య , గైని చిన్న అబ్బయ్య , ముప్పిడి కుమార్ ,గైని చిన్న ఆంజనేయులు, వడ్లకొండ సత్తయ్య గుగ్గిళ్ళ సామెల్ , బాష్పాక బిక్షపతి రవీందర్ గుగ్గిల ఉప్పన కందగట్ల భాస్కర్, గ్రామ యూత్ నాయకులు ఆవుల హరీష్ , గైని ప్రవీణ్, తేరాల శ్రీకాంత్, గుగ్గిళ్ళ ప్రభాకర్ , ఆకుల సాయి, గొలనకొండ నాగరాజు, జనగాం నరసింహ, నోముల రజనీకాంత్, మైల రాజు ఆకుల యాకన్న, తేరాల భాను,నాగరాజు సాగర్, గణేష్, నవీన్, శ్రీనివాస్ , వేణు, దయాకర్, శివశంకర్ , బన్నీ , సాయి, దుర్గ ప్రసాద్ , కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ కార్మికుల సమ్మె బాట

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టనున్నారు. జూలై 6 నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్మిక ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం ఎంపీడీవో శ్రీధర్ స్వామికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట రమేష్, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రం లాజర్ మాట్లాడుతూ జీపీ కార్మికులను పర్మినెంట్ చేసి, పీఆర్‌సీవో పేర్కొన్న బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60లో పేర్కొన్న వేతనాల్లో కేటగిరీ వారిగా పంచాయతీ సిబ్బందికి నెలకు రూ.15,600, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, కారోబార్, బిల్ కలెక్టర్ ఇతర స్కేల్ సిబ్బందికి రూ.19,500 చెల్లించాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని, అర్హులందరికీ ప్రమోషన్, ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వాలని, బకాయి వేతనం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోసు రాజు, నాయకులు నమిండ్ల శ్యాం, ప్రకాష్, కుంభం రాజు, జగన్నాథం, ఎల్లమ్మ, సునీల్, పాపమ్మ, మేరమ్మ అనిత, శేఖర్, చంద్రయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని చాగల్ గ్రామంలో పొన్నబోయిన రాజమ్మ అనారోగ్యంతో మరణించగా బుధ వారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, సర్పంచ్‌ల ఫోరం అ ధ్యక్షుడు పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేపూరి ప్రభాకర్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్‌లు పరామర్శించిన వారిలో ఉన్నారు.

అన్నదాతకు తప్పని నిరీక్షణ

మాఫీ కాదేమోనని రెన్యువల్ చేసుకోని వైనం - బకాయి దారులుగా ముద్ర వేస్తున్న బ్యాంకులు

నవతెలంగాణ-తొర్రూరు

రుణమాఫీ సకాలంలో అమలు కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. 2020లో రుణమాఫీ ప్రక్రియను రూపొందించినప్పటికీ అమలులో ఎడతెగని జాప్యం జరుగుతోంది. లక్ష రూపాయల లోపు పంట రుణాలను నాలుగు విడతల్లో నాలుగేళ్లలోగా మాఫీ చేయనున్నట్లు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన ఆచరణలో అమలుకు నోచుకోలేదు. దీంతో రైతులకు కొత్త రుణాలు అందడం లేదు. ఎప్పటిలాగే సాగు పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. పంట రుణమాఫీకి ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అప్పులు రెన్యువల్ చేసుకుంటే మాఫీ వర్తించదేమోననే భయంతో చాలామంది రైతులు బ్యాంకుల వైపు కన్నెత్తి చూడడం లేదు. ఫలితంగా బ్యాంకులకు రుణభారం అలాగే ఉండిపోగా రైతులను బకాయిదారులుగా గుర్తిస్తున్నారు. మరికొద్ది రోజుల్లో పొలాల్లో నల్లమట్టిని, పశువుల పేడను తరలించడం చేస్తున్నారు. కొందరు రైతులు సోయా, మొక్కజొన్న, వరి విత్తనాలను సేకరించే పనిలో ఉన్నారు. సాగు కోసం అవసరమైన పెట్టుబడులను రైతులు సమకూర్చుకోవాల్సి ఉంది. రుణమాఫీ ప్రకటించక ముందు పంటలపై వచ్చిన ఆదాయంతో రుణం చెల్లించేవారు. సీజన్ ఆరంభానికి ముందు మళ్ళీ బ్యాంకులో నుంచి అప్పు పొందేవారు. 2018 ఎన్నికల సందర్భంగా మరోసారి అధికారంలోకి వస్తే లక్ష రూపాయల వరకు పంట రుణమాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో రైతులు బ్యాంకులకు రుణాలు కట్టడం లేదు. మాఫీ కాదేమోనని రెన్యువల్ కూడా చేసుకోవడం లేదు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో మాఫీ కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తొలుత 25వేల రూపాయల లోపు, రెండో విడత 50 వేల లోపు రుణం బకాయి ఉన్నవారికే పంట రుణం మాఫీ అయింది. ఇప్పటివరకు వీరికి రుణమాఫీ కాలేదు. పంటల సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్న తరుణంలో పెట్టుబడుల కోసం వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో పంట రుణమాఫీ ని పూర్తిగా అమలు చేస్తే ఊరట లభిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లేకపోతే ఎప్పటిలాగే సాగు పెట్టుబడి కోసం అధిక వడ్డీ చెల్లించి వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

రైతుల అవస్థలను అర్థం చేసుకోవాలి : సోమిరెడ్డి, ప్రభుత్వం రైతుల అవస్థలను అర్థం చేసుకోవాలి

పెట్టుబడుల కోసం ఫైనాన్స్‌లను ఆశ్రయించాల్సి వస్తుంది. రుణమాఫీ చేస్తే రైతులకు ఎంతో ఊరట లభిస్తుంది. ఆ దిశగ ప్రభుత్వం చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలి.

సీఎం కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలి : మహమ్మద్ యాకుబ్, సిపిఎం మండల కార్యదర్శి, తొర్రూరు



రైతు రుణమాఫీ పై ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకోవాలి. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన పంట రుణమాఫీ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. రైతు ప్రభుత్వం గా చెప్పుకుంటున్న సీఎం కేసీఆర్ రైతుల రుణమాఫీ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి.

బిజీ బీజీగా మంత్రి ఎర్రబెల్లి పర్యటన





నవతెలంగాణ-కొడకండ్ల

తెలంగాణ రాష్ట్రంలో పల్లెలు గ్రామాలు తండాలు అభివృద్ధి చేయాలన్నదే మన ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన శాఖ గ్రంథాలయాన్ని 60 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ మధుసూదన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని పదేళ్లలోనే తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందేలా సురక్షితమైన పాలన అందించడం జరుగుతుందన్నారు. కష్టకాలంలో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు నన్ను ఆదరించడం జరిగిందని వారికి ఎల్లవేళలా వెనువెంట ఉంటూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా కషి చేస్తానన్నారు. అభివద్ధి చేసేవారిని ప్రజలు గుర్తించి వారికి చేయూతనివ్వాలని కోరారు. కొడకండ్ల మండలానికి ఈ ఐదు సంవత్సరాల కాలంలో 100 కోట్ల రూపాయలు వెచ్చించి ప్రతి గ్రామంలో అనేక సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. సిసి రోడ్లు డ్రైనేజీలు తో పాటు గ్రామ గ్రామీణ ప్రాంతాలకు లింక్ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాకాల సంపత్ రెడ్డి గ్రంధాల చైర్మన్ కష్టారెడ్డి ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్ యాకయ్య మార్కెట్ చైర్మన్ రాము జెడ్పిటిసి సత్తెమ్మ ఎంపీపీ జ్యోతి స్థానిక ఎంపిటిసి విజయలక్ష్మి మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ జిల్లా కలెక్టర్ శివలింగయ్య వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మంత్రి మాట్లాడుతుండగా మహిళలు గలాటా...

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పలు అభివృద్ధి కార్యక్రమాలపై సభలో మాట్లాడుతుండగా మహిళలు పేదలకు ఏమిచ్చారని మా గల్లీలో త్రాగునీరు రావడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి మాట్లాడుతూ అక్కడక్కడ చిన్న అంతర్యాయం జరుగుతుందని సమస్యను పరిష్కారాం చేసుకోవాలి తప్ప ఒక్కసారిగా అభివృద్ధి జరగదని విడుదలవారీగా ఒకదాని తర్వాత ఒకటి సమస్యలు పరిష్కరిస్తామని కొద్దిగా సమన్వయం పాటించాలని సూచించారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

మండల కేంద్రంలో రాజరాజేశ్వర స్వామి పీర్ల కొట్టడానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని కుల సంఘాలకు కమిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేయడంతో పాటు దేవాలయాలకు కూడా కొంత నిధులు కేటా యించడం జరుగుతుందని యూత్ ఆడుకునేందుకు జిమ్ కోసం మహిళా సంఘాల వివో భవనానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

ఉపాధి హామీ కూలీలకు బ్యాగ్ బాక్స్ పంపిణీ చేసిన మంత్రి

జాతీయ ఉపాధి హామీ పథకంలో మండలంలో పనిచేస్తున్న 960 ఉపాధి కూలీలందరికీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన సొంత ఖర్చులతో బ్యాగు వాటర్ బాటిల్ భోజనం పెట్టుకునే టిఫిన్ డబ్బా ను ఉపాధి కూలీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలందరూ సమయపాలన పాటిస్తూ ఉదయం ఏడు గంటల నుండి 12 గంటల వరకు అధికారులు ఇచ్చిన కొలతలు ప్రకారం పని చేస్తే సరి అయిన కూలి పడుతుందని కూలీలు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు.

గ్రామ పంచయతీకి డెడ్ బాడీ ఫ్రీజర్ పంపిణీ

మండల కేంద్రానికి చెందిన శివరాత్రి యాదగిరి తనతండ్రి జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో డెడ్ బాడీ ఫ్రీజర్ను ఉచితంగా పంపిణీ చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫ్రీజర్ను గ్రామపంచాయతీకి ఫ్రీగా డొనేట్ చేయడంతో డెడ్ బాడీని మోసుకపోయేందుకు అవసరమైన వాహనాన్ని 25 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి గ్రామపంచాయతీకి అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి యాదగిరి కుటుంబాన్ని సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

నవతెలంగాణ-గార్ల

ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు జారి పడి తలకు బలమైన గాయంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువతి మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని కొత్త పోచారం గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొత్త పోచారం గ్రామానికి చెందిన తిప్పారపు రూతు(32) ఈ నెల 22తేదిన భర్త హన్మంతరావుతో కలిసి ద్విచక్ర వాహనంపై గార్లకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో ఓ కోతి అడ్డురావటంతో ద్విచక్ర వాహనంపై నుండి జారి పడి తలకు బలమైన గాయం కావడంతో ఖమ్మం లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మతి చెందారు.మృతి చెందిన యువతి రూతుకి కుమార్తె, కుమారుడు ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రూతు ఆస్పత్రిలో వైద్యానికి రెండు లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి....

ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తిప్పారపు రూతు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు.

నేడు కేజీకేఎస్ రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సుకు గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్నే వెంకటమల్లయ్యలు కోరారు. జిల్లా కేంద్రంలో29,30న వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.గీతా కార్మిక సంక్షేమం-కల్లు గీత కార్పొరేషన్ పాత్ర అంశంపై ఈ సదస్సు జరుగుతున్న క్రమంలో ముఖ్య అతిథిలుగా తెలంగాణ కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్‌గౌడ్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మేకపోతుల వెంకట రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొననున్నట్లు తెలిపారు. గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి

జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్ పూర్

సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివద్ధిలో దూసుకుపోతున్నాయని జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సంపత్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సముద్రాల గ్రామ పరిధిలోని గుంటూరుపల్లిలో ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాజకీయాలకతీతంగా గ్రామాలు, పట్టణాలు అభివద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గుండె విమలనర్సయ్య, ఉపసర్పంచ్ హరి ప్రసాద్, ఎంపీటీసీ సుగుణ వెంకటేష్, జేమ్స్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, వార్డు సభ్యులు కట్ల రాజు, ఓరుగంటి శ్రీను, ఎల్లయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు భారీగా తరలిరండి

నవతెలంగాణ-బయ్యారం

జులై 2 న ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు హాజరు కావాలని ఏజెన్సీ ప్రజలకు పొంగులేటి కనకయ్య కార్యకర్తలు, ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. జులై 2 న ఖమ్మం పట్టణానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ రానున్న నేపథ్యంలో కార్యకర్తలు, ప్రజలు, పొంగులేటి, కోరం అభిమానులు రావాలని సూచించారు. ఈ పర్యటనలో మండల పొంగులేటి, కోరం పాల్గొన్నారు.

నవోదయలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని శ్రీ వివేకవర్దిని హైస్కూల్‌కు చెందిన మాలోతు డేవిడ్ రాజ్ ఇటీవల ప్రకటించిన నవోదయ 6వ తరగతి ప్రవేశ ఫలితాల్లో సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ డేవిడ్‌రాజ్‌ను, వారి తల్లిదండ్రులు హర్షీ, శ్రీదేవిలను ఘనంగా సన్మానించారు. యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం క్రమం తప్పకుండా మాపాఠశాలకు చెందిన విద్యార్థులు సీట్లు సాధిస్తున్నారన్నారు. నవోదయలో మాత్రమే కాకుండా తెలంగాణ గురుకులాల్లో సుమారు 60కి పైగా విద్యార్థులు సీట్లు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో

కూలీ కుటుంబం నుంచి డాక్టరేట్ వరకు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మారుమూల ప్రాంతం తల్లిదండ్రులు నిరుపేద కూలి పని చేసుకునే నేపథ్యం.. అయినప్పటికీ చదువుపై ఆసక్తితో అంచెలంచెలుగా ఎదిగి డాక్టరేట్ వరకు అభ్యసించి ఆదర్శవంతంగా నిలుస్తున్న కేసముద్రం మండలం కోరుకొండపల్లికి చెందిన జల్లె సంతోష. కోరుకొండపల్లి గ్రామంలో కూలి పని చేసుకునే గుజ్జునూరి రాములు, ఐలమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతోషలు ఉన్నారు. సంతోష బాల్యం నుంచే చదువులో ఆసక్తి కనబరుస్తూ పదో తరగతి కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్, ఇంటర్ కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించారు. ఆపై హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ అర్థశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. గ్రామానికి చెందిన డాక్టరేట్ అయిన భర్త మల్లేష్ సహకారంతో పీహెచ్‌డిలో చేరారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డాక్టర్ కె.ప్రతాపరెడ్డి పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ సంతోషకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నోట్‌బుక్స్, ఐడి కార్డులు, డ్యూయల్ డెస్క్ బెంచీల బహుకరణ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని రంగాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అవసరాలకు డ్యూయల్ బెంచీలు ప్రముఖ వ్యాపారి ఓలం కష్ణమూర్తి అందజేయడం జరిగింది. అందరి విద్యార్థులకు టై బెల్ట్, ఐడి కార్డ్‌లను ప్రముఖ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు కొల్లూరు రమేష్ అందజేశారు. విద్యార్థులకు సంవత్సరానికి సరిపడా నోట్‌బుక్స్, పెన్నులు, పలకలు పెన్సిళ్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారి శ్రీరామ్ చంద్రన్‌కుమార్ అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానోధ్యాయులు కాలేరు యాదగిరి, గ్రామ సర్పంచ్ భూక్య రాములు, పీఆర్టియూ అధ్యక్షులు బీరం జనార్ధన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్, సరిత, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-గార్ల

మద్దివంచ ప్రభుత్వ పాఠశాలకు మన ఊరు- మన బడి పథకంలో భాగంగా చేపడుతున్న నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని పిడిఎస్ యు మండల కార్యదర్శి యం.మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని మద్దివంచ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల ను పరిష్కరించాలని పిడిఎస్ యు అధ్వర్యంలో బుధవారం అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత వరకు పూర్తి కాలేదని అన్నారు. పాఠశాలలో అదనపు గదులు సరిపడక,వంటగది లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, వంట గది, మరుగుదోడ్లు నిర్మించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 36 మంది పిల్లలు ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.జడ్పీ ఎస్ఎస్ పాఠశాల చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మనోజ్, నిరంజన్, పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మనఊరు-మన బడి పనులను పూర్తి చేయాలి

ఎస్ఎఫ్ఐ, పీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-చిన్నగూడూరు

కార్పొరేట్ మాదిరిగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేబడుతున్నమని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం మన ఊరు - మన బడి పనులను వెంటనే పూర్తి చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు, పీడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు ధర్నా చేపట్టారు. గదిలో కూర్చున్నే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠాలు బోధించే ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు. మన ఊరు మనబడి పథకంలో ఎంపికైన పాఠశాలలో పూర్తిస్థాయిలో పనులు కాలేదని అన్నారు. 9 ఏండ్ల కాలంలో సుమారుగా 1200 ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని అన్నారు. టీచర్ల కోరతతో నాణ్యమైన విద్య ఎలా అందుతుందని అన్నారు. టీచర్ల బర్తి అయ్యేలోపు విద్యావాలంటీర్లను తీసుకోవాలని కోరారు. రెండో విడుత మన ఊరు మనబడిలో పాఠశాలలను ఎంపిక చేసి పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ రాంబాబు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, నాయకులు మహేష్, నవీన్, ప్రవీణ్, వినయ్ పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడుదాం : ఏఐపీకేఎంఎస్ డిమాండ్

నవతెలంగాణ-బయ్యారం

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతినిధి బందం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజాపంద బయ్యారం సంయుక్త మండల కార్యదర్శిబిల్లాకంటి సూర్యం మాట్లాడుతూ..దేశంలో 60 శాతం మంది వ్యవసాయ రంగంలో పని చేస్తున్నారని వారిలో 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలక వర్గాలకు కొమ్ముకాస్తూ సమస్యల పై ఉద్యమ కారులను కూడా సహించడం లేద నో, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ ప్రయోజనాల కోసం మతోన్మాదాన్ని ఉపయో గిస్తూ ఫాసిస్టు అణిచివేత చర్యలను పాల్పడుతుందని, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను పోలీసు దమన కాండతో అణిచివేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వ్యవసాయ కార్మికులకు హక్కుల సాధనకై ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు పూజల లచ్చయ్య, బత్తుల కృష్ణ, చిన్నం రాము, వాసంశెట్టి అప్పయ్య, ములుకూరి ప్రభాకర్ రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారం కోసం సబ్బండా జాతులు కలిసి నడవాలి : ఐనాల పరశురాములు

నవతెలంగాణ-నర్సింహులపేట

బహుజనులకు రాజ్యాధికారం కోసం సబ్బండా జాతులు కలసి నడవాలని బిఎస్పీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఐనాల పరశురాములు పిలుపునిచ్చారు.బుధవారం నర్సింహులపేట మండలంలోని వంతడపల గ్రామంలో బిఎస్పీ గ్రామ విస్తతస్థాయి సమావేశం మండల నాయకులు మందుల మహేష్ అధ్యక్షతన జరిగింది.ఈకార్యక్రమానికి ఐనాల పరశురాములు ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతు అగ్రకుల పార్టీలలో ఉన్న పాలకుల అవినీతి, అక్రమాలు, తీవ్ర నిర్లక్ష్యం, సామజిక, రాజకీయ, ఆర్థిక అసమానతల ఫలితమే ప్రజల పేదరికం.స్వాతంత్రం వచ్చి ఎనబై సంవత్సరాలు దాటిన పేదరిక నిర్మూలన జరగక పోవడానికి కారణం అగ్రకుల పార్టీల పాలకులే సబ్బండా జాతుల బతుకు మారాలంటే బహుజనులకు రాజ్యాధికారమే పరిష్కార మార్గమని బహుజన రాజ్యాధికారం కోసం బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తమ అత్యుత్తమమైన ఉద్యోగాన్ని వదిలి ప్రజాక్షేత్రంలో సబ్బండా జాతులను ఏకం చేస్తూ అగ్రకుల పార్టీల మర్మాన్ని బయట పెట్టుతు పాలకుల అవినీతి, అక్రమాలను ఎండగట్టుచున్నాడని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత మైనార్టీలు, అగ్రకుల పేదలు కలిసి కట్టుగా ఆరెస్పి వెంట నడిసి బహుజన రాజ్యం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ నియోజకవర్గ నాయకులు జినక కష్ణమూర్తి, మండల నాయకులు మందుల లక్ష్మణ్ గ్రామ నాయకులు కంచనపల్లి నాగరాజు, మెరుగు ఎల్లయ్య, మెరుగు వెంకటేష్, ఇర్రి నరేష్, మొగలగాని వెంకన్న గౌడ్, మిడతపల్లి ఎల్లయ్య, పోలుదాసు రాములు, మిడతపల్లి ఉప్పలయ్య, పోలేపంగు సంజీవ, సోమారాపు గోపయ్య, జంపాల లచ్చయ్య, మిడతపల్లి జగతి తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పంచాయతీలు

నవతెలంగాణ-నర్సింహులపేట

నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం నరసింహుల పేట పెద్ద నాగారం పాటు వివిధ గ్రామాలు. తండాలలో శివార్లలోని గెట్ టు పంచాయితీలు ఇతర పంచాయతీలు జోరుగా సాగుతున్నాయి. పంచాయతీకి వచ్చే పెద్దమనుషులు 20 వేల నుండి లక్ష రూపాయల వరకు డిపాజిట్ పెట్టి బహిరంగంగా పంచాయతీలు నిర్వహిస్తున్నారు.అధికార పార్టీ నేతల కనుసన్నల్లో ఈ పంచాయతీలు అన్నీ జరుగుతున్నాయ. కొంతమంది పెద్ద మనుషులు ఇప్పటికీ పంచాయతీ తెగిన డిపాజిట్లు ఇవ్వకుండా సొంత పనులకు వాడుకున్నారని ఫిర్యాదుదారులు వాపోతున్నారు. ఇక గట్టు పంచాయతీ అయితే ఫిర్యాదు దారులను ఒక ఆట ఆడుకుంటున్నారు భూముల రేట్లు పెరగడంతో పెద్ద మనుషులు పర్సంటేజ్ మాట్లాడుకుంటూ తగిన పర్సంటేజ్ ఇస్తేనే మీ వైపు పంచాయతీ మాట్లాడదామంటే ఫిర్యాది దారులతో తెలియజేస్తున్నారు. ఇక విడాకుల పంచాయితీల అయితే అమ్మాయి కి ఇచ్చే మరణాన్ని తగ్గించి అబ్బాయి వైపు కమిషన్ తీసుకొని అమ్మాయి ఇచ్చే పెట్టుపోతలు తిరిగి ఇచ్చే క్రమంలో వాటిని తగ్గించి అబ్బాయి వైపు కమిషన్ తీసుకుంటున్నారని తల్లిదండ్రులు చాలామంది ఆరోపిస్తున్నారు. ఇదంతా జరుగుతున్న కనీసం ఎవరు పట్టించుకోకపోవడం అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

భట్టికి మైలేజ్ వెళ్లకుండా మమ అనిపిస్తారా..?

నవతెలంగాణ-నరసింహులపేట

కర్నాటక ఎన్నికల ఫలితాలతో జోష్ మీదున్న తెలంగాణ కాంగ్రెస్‌కు ఇప్పుడు కొత్త టెన్షన్ మొదలైంది.సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రతో ఆ పార్టీకి మరింత ఊపొచ్చింది.జూలై 2వ తేదీన భట్టి పాదయాత్ర ఖమ్మంలో ముగుస్తుం ది. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించి, ముఖ్య అతిథులుగా రాహుల్, ప్రియాంకగాంధీలను ఆహ్వానించాలని భావిస్తోంది. ఈ సమయంలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపుగా ప్రత్యేక సభ ఉండాల్సిందేనని సీనియర్ నేతలు పట్టుబడుతున్నారు.

ఖరీఫ్ సాగుకు నేడు పాకాల నీటి విడుదల

నవతెలంగాణ-ఖానాపురం

రైతుల ఖరీఫ్ పంటల సాగుకు పాకాల నీటిని గురువారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామనరసయ్య తెలిపారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గత రబీ సీజన్ కు సంబంధించి పాకాల సరస్సులో సరైన నీటి నిల్వలు లేనప్పటికీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి,పట్టుదలతో గోదావరి జలాలు పాకాల చెరువుకు తరలించి మండే ఎండాకాలంలో సైతం పచ్చని ఫైర్లతో రైతుల కళ్ళల్లో ఆనందం చూసామని అన్నారు. ప్రస్తుత పాకాలచెరువు నీటిమట్టం 16 ఫీట్లు ఉన్నప్పటికీ నిర్ణీత సమయంలో రైతులు పంటలు పండించాలని ఉద్దేశంతో నీటిని విడుదల చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఓ డిసిఎంఎస్ చైర్మన్, ఎంపీపీ,జడ్పీటీసీ, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ పాలకవర్గం,రైతుబంధు మండల కన్వీనర్, సభ్యులు, క్లస్టర్ ఇంచార్జ్ లు,మహిళ కమిటీ బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని బావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించిన సముద్రాల సునీతా హన్మకొండ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సెక్టోరియల్ జీసీడిఓగా బదిలీపై వెళ్లగా బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.మనోహర్‌నాయక్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నిర్మల, ప్రసూన,వాసాంతి,రషీదా,మధుకర్, వెంకటేశ్వర్లు, సునీత స్రవంతి,శ్రీనివాస స్వామీ, యం.రవికుమార్, పి.ఈ. టి.గీతా విద్యార్థులు పాల్గొన్నారు.

ఆట యూనియన్ అధ్యక్షుడిగా తిరుపతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఆటో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా లోకిని తిరుపతి ,ఉపాధ్యక్షులు జంగంసురేష్, ప్రధాన కార్యదర్శి జంగం రాజు, కోశాధికారిగా అంబాల మహేష్, ప్రచార కార్యదర్శి సాయికృష్ణ, కమిటీ మెంబర్స్ ఎ.సతీష్,ఎండి.నసూర్, కె.రాజు, జి.సాంబరాజు, గౌరవ అధ్యక్షులు కొన్నే దేవేం దర్ రెడ్డి, ముఖ్య సలహాదారులుగా బొజ్జ శ్రీధర్, వెంకటేష్ యాదవ్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ ఆటో యూనియన్ సమస్యలపై ఎమ్మెల్యేదృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారమయ్యే దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర అభివద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 9ఏళ్ళు పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టగా, బుధవారం పార్టీ మండలశాఖ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో చేపట్టినకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కీర్తిరెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనువివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 నుండి 30 వరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఇంటికి వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. డోర్స్ స్టిక్కర్లను అతికించారు. కెసిఆర్ పాలనలో నిరుపేదలకు ఒరిగిందేమీ లేదని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిజెపికి ఓటు వేసి పట్టం కట్టబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పు రాజు,కానుగులనాగరాజు, కొత్తపల్లి శ్రీకాంత్, నరహరిశెట్టి రామకృష్ణ, విజయ్,విద్యాసాగర్,సంజీవరావు, రాజశేఖర్, నవీన్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

హుషారుగా ఆషాఢ మాసం వనభోజనాలు



నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాల్లో ఆషాడ మాసపు పసరిక వన భోజనాలకు బుధవారం ప్రజలు హుషారుగా తరలివెళ్లారు. ఆషాడ మాసంలో వర్షాలు అధి కంగా కురవడం, వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో ప్రజలందరూ సుభీక్షంగా ఉండాలని, పంటలు పండాలని పసరిక వన భోజనాలకు వెళ్ళడడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం తొలి ఏకాదశి ప్రారంభం కానుండడంతో గ్రామాల్లోని ప్రజలందరూ బుధవారం వనభోజనాలకు తరలివెళ్తుండడం 'నవతెలంగాణ' క్లిక్ మనిపించింది. పెద్దకోడపాక తాటి వనంలో అహ్లాదకర వాతావరణంలో ప్రజలు వన భోజనాలు చేసుకున్నారు.

మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో తొలి ఏకాదశి సందర్భంగా ప్రతి ఏ టా నిర్వహించే బీరన్న బోనాల ఉత్సవాలను కురుమ కులస్తులు బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్, గ్రామ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఎంపిటిసి మాచర్ల మంగమ్మ రవి, కులపెద్దలు సవాసి రమేష్, అమ్మరవి, రాజు, శ్రీను,శివ, అశోక్, మహేందర్, రంజిత్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం :మండలంలోని కొత్తూరు గ్రామంలో బుధవారం గొల్ల కురుమ కులస్తులు నిర్వహించిన బీరన్న బోనాల ఉత్సవాలలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పాల్గొన్నారు. గొల్ల కురుమ కులస్తుల ఆరాధ్య దైవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరన్న దేవుడు దయతో వర్షాలు సమద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు ఆయు ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆరాధ్య దైవాన్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ భూస రమఅశోక్,కుల పెద్ద మనుషులు కొమ్ము రాజు, కదారి సాంబయ్య,బాలుగు బిక్షపతి, సొసైటీ డైరెక్టర్ సొంటి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పోతురాజు కట్టయ్య, పార్టీ నాయకులు మండల కోటి,కోరే రాము,కోరి మల్లయ్య, పోతురాజు దేవేందర్, బైటి,మాద్దూరి బాబు, కుమారస్వామి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను పాతరేస్తేనే ప్రజలకు భవిష్యత్తు

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పుట్ట సురేందర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని పాతరేస్తేనే తెలంగాణ ప్రజలకు బంగా రు భవిష్యత్తు అని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు పుట్ట సురేందర్ అన్నారు. గ్రేటర్ 65వ డివిజన్ సుబ్బయ్యపల్లిలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోలెపాక అశోక్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే ధనిక రాష్ట్రం అప్పుల పాలైందన్నారు. ప్రాజెక్టులు, సంక్షేమ, అభివృద్ధి పథకాల పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్న ఘన చరిత్ర ఉందని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తేనే నిరుపేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వస్కుల చిరంజీవి, జిల్లా, డివిజన్ నాయకులు అయ్యాల రాంరెడ్డి, శ్రీపతి మల్లేషం, పుట్ట కృష్ణస్వామి, సందెల రాజు, సందెల క్రిష్ణ, శ్రీపతి కట్టయ్య, పుట్ట సంజీవయ్య, పుట్ట ప్రకాష్, భుజంగరావు, పుట్ట కిరణ్, పోషాలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరన్న బోనాల పండుగ

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతియేట తొలిఏకాదశి పర్వదినానికి ముందు రోజున గొల్ల కురుమలు నిర్వహించే బీరన్న బోనాల పండుగ బుధవారం రోజు హసన్‌పర్తిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గొల్ల కురుమల కుల పెద్దల సమక్షంలో పోతురాజులు విన్యాసాలు చేయగా శివసత్తులు పూనకాలతో ఊరేగింపుగా ఊరి పొలిమేరకు చేరుకొని బీరన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. హసన్‌పర్తి యాదవనగర్, కురుమవాడ నుంచి గొల్ల కురుమ కులానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బోనాలతో ఊరేగింపు నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి గొల్ల కురుమలు స్వగ్రామానికి చేరుకొని బీరన్న గుడికి చేరుకొని యాటలతో బలి ఇచ్చి బోనాలు సమర్పించి బీరన్న పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పు చప్పుళ్ల, డోలు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తులపూనకాలు, యువకులకేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కోరే కుమారస్వామి, కాలే యాదగిరి, బక్కయ్య, సమ్మయ్య, దాడి పెద్దరాజు, మారం సదానందం, వేల్పుల సదానందం, వేల్పుల రమేష్, దాడి వెంకటయ్య, దాడి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.జయలక్ష్మి





నవతెలంగాణ-వర్ధన్నపేట

ఐసిడిఎస్ పరిరక్షణకై అంగన్వాడి ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్పేర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జూన్ 16న అదిలాబాదులో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి నాయకత్వంలో అంగన్వాడి సమస్యలపై రాష్ట్ర జీపు జాత ప్రారంభమై బుధవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చేరుకోవడంజరిగింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్స్‌లో అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి సిఐటియు జిల్లా కార్యదర్శి మొక్కెర రామస్వామి, సహాయ కార్యదర్శి తుమ్మల సాంబయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి పి .జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే తొమ్మిది సంవత్సరాలు అవుతుందని ఈ కాలంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని దేశంలోధరలువిపరీతంగా పెరిగి పోతున్నా పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు పెంచలేదని 2018లో టీచర్లకు రూ.1500 లు, హెల్పర్లకు రూ.750లు, మినీ వర్కర్లకు రూ.1250లు పెంచింది కానీ బడ్జెట్ నుండి ఐసిడిఎస్‌కు 40 శాతం నిధులు తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని చెల్లించడం సాధ్యం కాదని చెబుతున్నాయన్నారు. బడ్జెట్ తగ్గించడం వల్ల ఐసిడిఎస్ సేవలకు అంతరాయం కలుగుతుందని పక్క భవనాలు, పోషకాహారం సెంటర్ అద్దెలు,మెస్ చార్జీలు ఖాళీ పోస్టులు తదితరులు అన్ని సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్లో ఉంటున్నాయన్నారు.

2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కులను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం, ఈఎస్ఐ, పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలని తీర్మానం చేసింది కానీ ఇప్పటికి ప్రభుత్వం అమలు చేయడం లేదు 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు అంగనవాడి ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం గ్రాడ్యువిటికి అర్హులని తెలియజేసింది కానీ ఇప్పటివరకు ప్రభుత్వం దీనిపై స్పందనలేదు ఎన్ని పి నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వహించడం చేస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం కూడా సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. టిఏ, డిఏలతోపాటు సకాలంలో వేతనాలు, బిల్లులు, మెస్‌చార్జీలు చెల్లించడం ఆన్‌లైన్‌లో అనేక యాపులు పెట్టి పని భారాన్ని పెంచుతున్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేయకుండా పనిభారంపెంచుతు న్నాయని వీటి పరిష్కారం కొరకు రాబోయే భవిష్యత్తు లో ఉద్యమ పోరాటాల ద్వారా తిప్పి కొట్టాలని జయలక్ష్మీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంకు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు మీరు, ప్రధానకార్యదర్శి రాజేశ్వరి, కార్యదర్శి లక్ష్మి, సత్యవతి, సంగీత, భారతి, రేణుక, వెల్‌పర్సన్ నుండి అనిత, మినీ వర్కర్ నాగమణి, రజితలతో పాటు ఐదు మండలాల నుండి సర్కిల్లోని వ ర్కర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ దళితబంధు ఇస్తాం : ఎమ్మెల్యే చల్లా

నేటి నుండి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

దేశమంతా తెలంగాణ వైపు చూసేలా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అర్హులందరికీ విడతల వారీగా అందిస్తామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.బుధవారం హనుమకొండలోని వారి నివాసంలో ఎస్సి కార్పొరేషన్ జిల్లా అధికారులు,నియోజకవర్గంలోని ఎంపిడిఓలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా బలోపేతం చేయడానికే సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు.ఇంత మంచి పథకాన్ని దళితులంతా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు.ఏ యూనిట్ ద్వారా వారి కుటుంబానికి మేలు కలుగుతుందో కుటుంబ సభ్యులంతా ఆలోచించి ఆ యూనిట్ ని ఎంచుకోవాలని అన్నారు. గురువారం నుండి పరకాల, నడికుడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం మండలాల వారు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో, పరకాల మున్సిపాలిటీకి చెందిన వారు పరకాల పట్టణంలోని మున్సిపల్ జి డబ్ల్యూఎంసి పరిధిలోని 15 ,16 ,17 డివిజన్ల పరిధిలోని వారు జిడబ్ల్యూఎంసి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. దరఖాస్తు వెంట కులం, ఆదాయం, నివాసం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు కాపీలను జతచేయాలి తెలిపారు.ఒంటరి మహిళలు,పురుషులు,58 సంవత్సరాల పైబడిన వారికి ఈ పథకం వర్తింపదని తెలిపారు. దరకాస్తు దారుని ఆధార్ గుర్తింపు కార్డు స్థానిక నియోజకవర్గానికి చెందినదై ఉండాలని అన్నారు.ఒక్క కుటుంబానికి (ఒక రేషన్ కార్డు) ఒకటే యూనిట్ వర్తిస్తుందని అన్నారు.వయస్సు పైబడిన తల్లిదండ్రుల ఉంటె వారి కుటుంబంలో కుమారులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, మాధవీలత, సురేష్, ఎంపిడిఓలు రాజేంద్రప్రసాద్,అనిత, శ్రీనివాస్ రెడ్డి,రవీందర్,వీరేశం,వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు కేఎల్ఎన్ కన్వెన్షన్ హాలులో బుధవారం నిర్వహించిన ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారుల సమీక్షా సమావేశంలోఎమ్మెల్యే ఆరూరి రమేష్, బీఆర్ఎస్ పార్టీ యుజవన నాయకుడు ఆరూరి విశాల్ మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులను సోషల్ మీడియా వేదికగా మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాల విమర్శలకు ఘాటుగా స్పందించాలన్నారు. మహిళలకు, యువకులందరూ సోషల్ మీడియా వేదికగా చురుకుగా పాల్గొని ఉత్సాహంతో పని చేసి ప్రతిపక్షాలు చేసే నిరాదరణ ఆరోపణలు, చేసిన అభివద్ధి పనులపై అక్కసుతో చిల్లర మల్లర ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నాన్ని తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బండి నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ రామక్రిష్ణ, అడ్మిన్ ఎస్సై దేశిని విజయ్‌కుమార్, ఎంపీపీ కేతపాక సునితరాజు, జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, రైతు సమితి మండల కన్వినర్ అంచూరి విజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రమేష్‌గౌడ్, మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జల వనరులు పర్యావరణ పరిరక్షణపై సదస్సు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వివేక నగర్ కాలని శ్రీశ్రారదాంబ దేవాలయ ప్రాంగణంలో, వివే క నగర్ కాలని, అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్వర్యంలో 'జల వనరులు-వాటి ఆవశ్యకత ' అనే అంశంపై కాలని కమిటి అధ్యక్షులు లింగం పల్లి వేణుగోపాలరావు అధ్యక్షతన బుధవారం సెమినార్ నిర్వహించారు. పర్యావరణ ఉద్యమ శ్రేయోభిలాషి జల వనరుల శాఖ ప్రముఖఇంజనీరు మేరుగు శేషగిరి సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ జల వనరులు అంటే నదులు, సరస్సులు, చెరువులు, కుంటలు బోరు బావులు అనే వివరిస్తూ నగరాల విస్తరణ జనాభా పెరుగుదల వేగంగా జరుగుతుంది. మన పూర్వీకులు అందించిన చెరువులను కాపాడక పోగా వాటి విధ్వంసం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. నగరాల్లో బోర్లు లక్షల సంఖ్యల భూగర్భ జలాలు తోడేస్తున్నాయి. జలవనరులైన చెరువులు కాపాడితేనె భూగర్భ జలాల నిల్వకు ఏకైక మార్గమని వివరించారు.

ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తుపాకుల దశరథం రాసేన పర్యావరణం జల వనరులు ప్రాధాన్యతను తెలిపే పర్యావరణోద్యం పాటను కాదని కమిటి అధ్వర్యంలో ఆవిష్కరించి తుపాకులు దశరథమ్ నీ అంచినందించారు. కాలని కమిటి అధ్యక్షులు లింగం పల్లి వేణుగోపాల్ రావు తన అధ్యక్షోపన్యాసంలో భూగర్భ జలాలు పొదుపు గా వాడుకోవాలని నీటి వృథా అరికట్టాలని, నగరంలో భూగర్భ జల నిలువలు తగ్గి పోతున్నాయన్నారు. ఈ సదస్సుకు పురావస్తు పరిశోధకుడు డాక్టర్ రాచర్ల గణపతి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా 56వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు మునేంద్రనాథ్ పాల్గొని ప్రసంగించారు. కాలనీ కమిటి సహధ్యక్షుడు మీసాల రమేష్, ప్రధాన కార్యదర్శి బుర్ర విజయపాల్, ఉపాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కమ్యూనిటి హాల్ అధ్యక్షుడు మర్రి ప్రభాకర్, ఆలయ ప్రధాన అర్చకులు మధు శర్మ కాలనీ అభివృద్ధి కోసం అర్చన చేసి అమ్మవారి ఆశీస్సులుండాలని కాలని కమిటి కార్యవర్గాన్ని ఆశీర్వదించారు. దళిత బంధు సంరక్షణ సమితి హనుకొండ జిల్లా అధ్యక్షులు గూడెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలు లేని రోడ్లు - మునుగుతున్న ఇండ్లు

ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో సంబంధిత ఇంజనీర్లు సరియైన ప్రణాళికలు లేకుండా పలు కాలనీలలో ప్రజాధనంతో నిర్మిస్తున్న సీసీరోడ్లు, డ్రైనేజీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వానాకాలంలో చిరుజల్లులకే ఇండ్లలోకి నీరు చేరి నీట మునిగి ప్రజలు నానా యాతనలు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం పాలకుల అసమర్థత వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కొంత మంది కాంట్రాక్టర్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ప్రణాళికలను అమలుచేయకుండా ఇష్టారాజ్యంగా రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడంవల్ల ఆయా కాలనీలలోని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సదరు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం వల్ల ఇటు ఇంజనీరింగ్ అధికారులు, ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గి ప్రణాళికలకు విరుద్ధంగా సందరు కాంట్రాక్టర్ చేపడుతున్న నిర్మాణాలవల్ల నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు సరియైన ర్యాంపులు, కావాల్సినంత మందం లేకపోవడం కొంత ఇబ్బందికరంగా మారింది. దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథాకావడం, ఇటు ప్రజలకు నిరుపయోగమైన నిర్మాణాలు చేపట్టడంతో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులపై పలుఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటకైనా సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు సిమెంట్ కాంక్రిట్ పనులు చేపడుతున్న సమయంలో క్యూసీ అధికారులు ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి తమ ప్రాంతాలలో నాణ్యమైన నిర్మాణాలు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

పేదింటి బిడ్డకు విద్యా భరోసా



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామం చెందిన మేరపాకుల చంద్రశేఖర్ బైక్ మెకానికల్ నివసిస్తున్నారు. గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో చంద్రశేఖర్ మంచానికి పరిమితమైపోయారు. చంద్రశేఖర్ కుటుంబం పరిస్థితిని చూసి చలించిన గుడ్‌షెపర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు ముది గొండ అనిల్ యాదవ్ చంద్రశేఖర్ కుమారుడు అయిన నిహాన్ దత్తత తీసుకొని ఎల్‌కెజి నుండి పదవ తరగతి వరకు తనవిద్యకు సంబంధించిన పూర్తి బాధ్యత అనిల్ పూర్తి బాధ్యతను తీసుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జోసఫ్ విజయ్, శ్రావణ్‌కుమార్, రామచందర్, రాజు, రత్నం, చంద్రశేఖర్ కుటుంబం హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ ముక్కెర ముఖేష్



నవతెలంగాణ-శాయంపేట

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ముక్కెర ముఖేష్, పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బుధవారం ఈనెల 30న పరకాల పట్టణంలోని మయూరిగార్డెన్లో జరిగే మహాసభను జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధ సాధనకై ప్రతిఒక్కరూ ఐక్యంగాఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో తమ హక్కులను సాధిం చుకునేందుకు రాజీపడకుండా గత 29ఏళ్లుగా పోరాడుతున్న ఏకైక చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు మాత్రమే దక్కిందన్నారు. కోట్లాదిమంది మాదిగ ఉపకులాల, ప్రజల జీవితాలలో రిజర్వేషన్ వెలుగులు నింపడానికి, తక్షణమే పార్లమెంటులో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధతను సాధించుకోవడానికి పాటుపడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, 9 ఏళ్ల గడుస్తున్నా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటకైనా కేంద్ర ప్రభుత్వం ఎస్సీవర్గీకరణపై చిత్తశుద్ధిచూపి, ఎస్సీ కేటగిరీలో ఉన్న అన్ని కులాలకు రిజర్వేషన్లు లభించాలంటే జనాభా ప్రాతిపదికన ఉపవర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మందకష్ణ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంబర్తి భరత్ చంద్ర, మనోజ్, కోటి, చేరాలు, పాల్సన్ పాల్గొన్నారు.

ప్రార్థన వేళ వినూత్న కార్యక్రమాలతో పఠనోత్సవం



నవతెలంగాణ-ఐనవోలు

పఠనోత్సవాలలో భాగంగా ప్రాథమిక పాఠశాల ఉడుతగూడెంలో ప్రార్థన సమయంలో విద్యార్థులచే కథలు చదివించడం, పొడుపు కథ, గేయాలు చెప్పించడం ద్వారా విద్యార్థుల్లో పఠన శక్తి పెంపొందించే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. బుధవారం నుండి ప్రతిరోజు విద్యార్థులచే ప్రార్థన సమయంలో పొడుపు కథ,కథ, గేయము, సూక్తులు చెప్పించడం జరుగుతుందని దీని ద్వారా విద్యార్థుల్లో ధారాళంగా, భయం లేకుండా చదివే అభిరుచి పెరుగుతుందని ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవి తెలిపారు.

సింగారం పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ

సింగారం ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థులందరికి ముక్కెర అనిల్ రెడ్డి ప్రత్యేకించి హాజరు కాకున్నా వారి తల్లిదండ్రులు చల్మారెడ్డి, పద్మసోదరుడు సురేష్ రెడ్డి, స్నేహితుడు శ్రీనివాస్ చేతుల మీదుగా నోట్ బుక్స్ ,పెన్స్, పెన్సిల్స్, ఎరైజర్స్, షార్ప్‌నర్స్ పంపిణి చేయించి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపట్లవారి దాతృత్వాన్నిచాటారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు మేరీ ఫాతిమా, రామకృష్ణారెడ్డి, మమత, ప్రశాంత్, వెంకటయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో ద్విచక్ర వాహనం దగ్ధం

నవతెలంగాణ-నర్సంపేట

అనుమానస్పద స్థితిలో ద్విచక్ర వాహనం దగ్ధమైన సంఘటన చోటుచేసుకొంది. బాధితుడు గుండెబోయిన సాయికుమార్ అనే యువకుడి కథనం ప్రకారం ఈ నెల 27న రాత్రి 11 గంటల ప్రాంతాన సాయికుమార్ ఓ పుట్టిన రోజు వేడుకలకు హాజరై పట్టణంలోని సర్వాపురంలోని తన ఇంటికి చేరుకున్నాడు. ఇంటి ముందు రేకుల షెడ్డులో తన యమహా ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి సాయికుమార్ నిద్రించాడు. అర్ధరాత్రిషెడ్డుల నుంచి పొగలు వస్తుండడాన్ని గుర్తించిన అతని కుటుంబ సభ్యులు హుటాహుటినా లేచి చూశారు. షెడ్డులోని ద్విచక్ర వాహనం మంటల్లో కాలుతుండడం గుర్తించారు. వెంటనే నీళ్ల పోసి మంటలను ఆర్పివేశారు.అప్పటికే వాహనం ట్యాంకు, సీటు ఇతర భాగాలు కాలిపోయాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించి దగ్ధం చేసి ఉంటారని అనుమానిస్తూ సాయికుమార్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి కుమార్ తెలిపారు. ఈ వాహనాన్ని ఇటివలే రూ.2.39లక్షలు వెచ్చించి కొనుగోలు చేసినట్లు బాధిత యువకుడు సాయికుమార్ తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి విద్యార్థి మృతి

బీటెక్ చివరి రోజునే జీవితం ముగింపు

దుర్ఘటనతో కళాశాలలో విషాదఛాయలు



నవతెలంగాణ-నర్సంపేట

ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపు తప్పి ఓ విద్యార్థి మతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బీటెక్ చదువు చివరి రోజునే ఆ విద్యార్థి ప్రమాద సంఘటనతో తన జీవితానికి ముగింపు పలికిన దుర్ఘటన విషాదాన్ని నింపింది.. సూర్యాపేట జిల్లా కేంద్రం చింతల చెరువు ప్రాంతానికి చెందిన కుంభం సాయికిరణ్ (23) వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామంలోని బిట్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు. బుధవారం నాటికి సాయికిరణ్ బీటెక్ చదువులు పూర్తి చేసుకున్నాడు. ఈరోజునే ద్విచక్ర వాహనంపై లక్నెపల్లిగ్రామ సమీపంలోని కల్వర్టు వద్ద అదుపు తప్పి కింద పడిపోయాడు. తలపై తీవ్ర గాయాలయిన సాయికిరణ్‌ను స్థానికులు గుర్తించి అంబులెన్స్ ద్వారా నర్సంపేటలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు చేసి అప్పటికే యువకుడు సాయికిరణ్ చనిపోయినట్లు నిర్ధారించారు. సాయికిరణ్ తల్లి దండ్రులకు కళాశాల సిబ్బంది సమాచారం అందించారు. బీటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులు సంతోషాలను పంచుకొనే రోజునే ప్రమాద సంఘటనలో విద్యార్థి సాయికిరణ్ అకాల మరణం చెందడం కళాశాలలో తీవ్ర విషాదం నెలకొంది.

యు బ్లడ్ ఆప్ అవగాహన సదస్సు

నవతెలంగాణ-మట్టెవాడ

జిల్లా వైద్య,ఆరోగ్యశాఖలో పని చేస్తున్న వైద్యాధికారులందరికి యూబ్లడ్ ఆప్ సభ్యులు శ్రీ చిలువేరు శంకర్ ఆధ్వర్యంలో యూబ్లడ్ ఆప్ అవగాహన సదస్సును హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణి శ్రీ, డాక్టర్ ఉమా శ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్‌రెడ్డి రక్త దాన ఆవశ్యకత, రక్త దాతలను ప్రోత్సహించడంలో వైద్యాధికారులు, సిబ్బంది ఆశాలపాత్రను వివరించారు. ఈ సందర్భంగా చిలువేరు శంకర్ మాట్లాడుతూ, యు బ్లడ్ యాప్ అనేది కష్ట కాలంలో ప్రాణాపాయ స్టితిలో పేషెంట్‌కి డోనర్‌కి మధ్యవారధిగా పని చేస్తుందని, మరియు ఎమర్జెన్సీ సమయంలో రక్తం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో యు బ్లడ్ అనేది ప్రముఖ పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, మరో 10 మందికి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి నిరుపేద కుటుంబాలకు ఒక గొప్ప సంజీవని అని పేర్కొన్నారు. ఈ యాప్‌ని డాక్టర్ జగదీశ్ బాబు యలమంచిలి ప్రారంభించారని, సోనుసూద్ లాంటి సామాజిక సేవ బాధ్యత గల బాలీవుడ్ నటుడు ఈ యాప్ కి బ్రాండ్ అంబాసిడర్ గా ఉండటంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణి శ్రీ, డాక్టర్ ఉమా శ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఎస్ఓ ప్రసన్నకుమార్,వైద్య అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టుల సిక్స్‌మెన్ కమిటీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ స్థలాల గుర్తింపుకోసం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను బుధవారం జర్నలిస్టుల సిక్స్‌మెన్ కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. సీఎం కెసిఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీమేరకు జర్నలిస్టులకు త్వర లోనే ఇండ్ల స్థలాలు మంజూరుకు సత్వర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు కోసం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను గు ర్తించి సత్వరమే అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బొక్క దయాసాగర్, కమిటీ సభ్యులు బీర్.లెనిన్, మస్కపురి సుధాకర్, నాయకపు సుభాష్ గౌడ్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, బోల్లారపు సదయ్యలున్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

గురువారం 29 జూన్ 2023

గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ని కలిసిన రాష్ట్ర రజక సంఘ నాయకులు



నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో హిమాయ త్ నగర్‌లోని టూరిజం కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమితి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, రజక సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు) టూరిజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి, రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

121 జీవోను రద్దు చేయాలి

రాష్ట్ర అర్చక ఉద్యోగ జాక్ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 121ను వెంటనేరద్దు చేయాలని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ డిమాండ్ చేశారు. హనుమకొండలో బుధవారం జరిగిన అర్చక సంఘం ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన వరంగల్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ జోన్‌లోని అర్చకుల ఆత్మీయ సమ్మేళనం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఏడిసి పురాకుల జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అర్చకులకు ప్రభుత్వం వేతనాలు కల్పిస్తుందన్నారు. అర్చకఉద్యోగ జాక్ చైర్మన్ గంగుఉపేందర్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సుమారు 10వేల దేవాలయాలకు దీప ధూప నైవేద్యాలు అందించే విధంగా సహకరించడంతోపాటు అర్చకులకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వేతనాలు వేతనాలు ఇస్తామని 2015లో హనుమకొండలో జరిగిన అర్చక సదస్సులో హామీ ఇచ్చి 57జీవోలో చెప్పిన విధంగా 5632 మంది అర్చక ఉద్యోగులకు గ్రాంట్ఇన్ ఏయిడ్ వర్తించేలా జీవో ఇచ్చారు. కానీ అధికారులు నిబంధనలు అడ్డుపెట్టుకొని 3600 మాత్రమే అమలు చేస్తూ 121 జీవో ఇచ్చారని దానివల్ల అర్చక ఉద్యోగులు నష్టపోతున్నారని ఆ జీవోను వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు. అర్చకఉద్యోగుల స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టి అర్చక ఉద్యోగులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ వచ్చే విధంగా రూల్స్ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తనుగుల రత్నాకర్, పరశురాం, వీరేంద్ర చారి, అగ్ని మూత్రం చంద్రశేఖర శర్మ, గోవర్ధనం సంపత్ కుమార్ స్వామి, దాములూరి వీరభద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

సైకియాట్రిస్ట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మట్టెవాడ

నేషనల్ హెల్త్ మిషన్ కింద వరంగల్ జిల్లాలో ఎన్ ఎం ఎచ్ పి ప్రోగ్రాంలో సైకియాట్రిస్ట్ పోస్ట్(1) భర్తీ చేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరతు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది . మల్టీ జోన్..1(కాళేశ్వరం జోన్, బాసర జోన్, రాజన్న సిరిసిల్ల జోన్, భద్రాద్రి కొత్తగూడెం) స్థానికత కలిగిన అర్హులైన అభ్యర్థులు వాక్ ఇన్ ఇంటర్వ్యూ కు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు తేది 30 జూన్ 2023 రోజున ఉదయం 11 గంటలకు హాజరు కాగలరు. పూర్తి వివరములు కొరకు https://warangal . telangana.gov.in వెబ్‌సైట్‌ను చూడాలన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరం ఏనుమాముల ప్రాంతంలోని ముసలమ్మ కుంట చెరువు శిఖం భూమిలోని 18 ఎకరాలు కబ్జాకు గురైందని కబ్జా కోరుల నుండి చెరువు భూమిని రక్షించాలని ఎంసిపిఐ కాశిబుగ్గ ఏరియా బాధ్యులు గోవర్ధన రాజు అన్నారు. ఏనుమాముల ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏనుమాముల మార్కెట్ చివరలో ఉన్న ముసలమ్మ కుంట భూమి అన్యాక్రాంతం అవుతున్నదని దీనిపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లి పోతున్నాయని కబ్జాదారుల చేతుల నుండి రక్షించేందుకు ఎంసిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చెరువు శిఖం భూమిలో జెండా పాతడం జరిగిందని ఎనిమిది రోజులుగా పేదల గూడు కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు పేదలు ఇల్లు కిరాయిలు కట్టలేక అవస్థలు పడుతున్నారని అలాంటి పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని డిమాండ్ చేశారు. ఎకరాలకొద్ది ప్రభుత్వ భూములు ఉన్నాయని పేదలకు దక్కాల్సిన ప్రభుత్వ భూములను కొందరు కబ్జా కోరలు అధికారులతో కలిసి కబ్జాచేస్తూ కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారని అన్నారు. కబ్జాదారుల నుండి అధికారులు భూములను స్వాధీనం చేసుకొని పేదలకు 60 గజాల చొప్పున అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జగదీష్, కాశిబుగ్గ కమిటీ సభ్యులు అనూష, ప్రేమలత, రేణుక, నాగరాణి, సుధీర్, కళ్యాణి, ఆజాం ,శ్రీలత, అనిల్, వెంకటేష్, స్వామి, చిన్న అనుష, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తలకు ఘన స్వాగతం

నవతెలంగాణ-కాజీపేట

భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్యటనలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడు రోజులు పర్యటించే విస్తరక్‌లు భూపాల్ నుండి ప్రత్యేక రైలులో బుధవారం మధ్యాహ్నం కాజీపేట రైల్వేస్టేషన్ కు చేరుకొగా వివిధ రాష్ట్రాల నాయకులు, కార్యకర్తలకు బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ హాజరై కార్యకర్తలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, ధర్మారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత్ శంఖ్వార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలులేని వాహనాలకు జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వా హనాల వెంబడి సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు జరిమాన విధిస్తామని హెచ్చరించారు. వాహనాలపై ఉన్న పెండింగ్ ఛలాలను కట్టించారు. పోలీస్ సిబ్బంది సురేందర్ కుమారస్వామి తదితరులు ఉన్నారు.

దళితబంధు లబ్ధిదారులను గ్రామసభల్లో ఎంపిక చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

దళిత బంధు లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి అని ఆర్ ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్, సిపిఐ (ఎం) మండల కార్యదర్శి మాదాసి యాకూబ్,సిపిఐ మండల కార్యదర్శి పర్వతాల ఎల్లస్వామి,టిడిపి మండల నాయకులు కట్ల వీరభద్రయ్య,అఖిల భారత రైతు సంయుక్త సభ వర్ధన్నపేట నియోజకవర్గం కన్వీనర్ ఎన్నమనేని వెంకటేశ్వరరావులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం మండల అఖిలపక్ష ప్రజా సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన దళిత బంధు పథకం రెండో విడత కోసం దళితుల నుండి దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వం స్వీకరించి దళిత బంధు లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. బీసీ కులాలకు లక్ష రూపాయల రుణంకోసం లబ్ధిదారుల నుండి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించిన కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకము లబ్ది దారుల నుండి దరఖాస్తులు ఆన్ లైన్లో ప్రభుత్వ స్వీకరించకపోవడం దళితులపట్ల వివక్షత చూపుతోందని వారు విమర్శించారు. మొదటి విడత దళితబంధు లబ్ధిదారుల నుండి ప్రజా ప్రతినిధు లు 30శాతం కమిషన్ తీసుకున్నారని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించ డం సిగ్గుచేటుగా ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దళితబంధువు రెండో విడత దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా తీసుకోకపోతే అఖిలపక్ష దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గీతా కార్మిక సంక్షేమ సంఘం మండల కన్వీనర్ దొమ్మటి వీరస్వామి,సురేందర్ పాల్గొన్నారు.

యూనివర్సిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఉద్యమం



జూలై 1 నుండి 7 వరకు ఆందోళనలు

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలలో పనిచేస్తున్న డైలీ వేజ్ టైం స్కేల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను క్రమబద్ధీకరించాలని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 1 నుండి 7 వరకు ఆందోళనలు చేపట్టనున్నట్లు సీఐటీయూ రాష్ట్రకార్యదర్శి యూనివర్సిటీల యూనియన్ గౌరవ అధ్యక్షులు జే.వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో మెట్టు రవి అధ్యక్షతన రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జె వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తుందని కనీస వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని తీవ్రంగా విమర్శించారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికిసమాన వేతనం ఇచ్చేదానిలో నాన్చివేత ధోరణితో వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు యూనివర్సిటీలకి గ్రాంట్లు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలతో సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు సమస్యల సాధన కోసం యూనివర్సిటీ ఉద్యోగ కార్మికులు ఐక్యంగా ఉద్యమాలు చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని యూనివర్సిటీలలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై 1వ తేదీన నిరాహార దీక్షలు జూలై 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు డిమాండ్ బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం జూలై 7వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద శంఖారావ నిరసన సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనివర్సిటీ యూనియన్ నాయకులు కే చిరంజీవి, శ్రీనివాస్, జి సమ్మయ్య, దేశిని రవి, రామచందర్, రఘు, పద్మ ,యస్.రమ, యస్.రమేష్, రాజ్, భరత్ లతోపాటు వివిధ యూనివర్సిటీల ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు భవనం నిర్మించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్



నవతెలంగాణ-మట్టెవాడ

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు రంజిత్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో పెరుకవాడలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను బుదవారం సందర్శించనారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల సమస్యల గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుకవాడ ప్రభుత్వ పాఠశాలకు పక్కా సొంత భవనం లేక అద్దె భవనంలో ఉంటూ ఇరుకు గదులకు విద్యార్థులు పరిమితమయ్యారు. మన ఊరు మనబడి పథకం కింద నిధులు కేటాయించినప్పటికీ సొంత భవనం లేక అభివృద్ధి పనులకు నోచుకోలేకపోయింది స్థానికంగా అక్కడ ఉంటున్నటువంటి స్థానిక ఎమ్మెల్యే చొరవచూపి ప్రత్యేక నిధులు కేటాయించి ఆ ప్రభుత్వ పాఠశాలకు సొంత భవనం నిర్మించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్స్ లేక చెత్తాచెదారంతో చెల్లాచెదురుగా చెత్తతో కూడినటువంటి పరిస్థితి ఉన్నది కొన్ని సమయాల్లో విద్యార్థులే తమ బడులను బాగు చేసుకునే పరిస్థితి ఉంది అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై నేటికి 20 రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ ఇవ్వకపోవడం అనేది సిగ్గుచేటు అని అన్నారు.

అదేవిధంగా మనఊరు-మనబడి మనబస్తి మనబడి కార్యక్రమంలో భాగంగా పెరుకవాడ ప్రభుత్వ పాఠశాలకు నిధులు కేటాయించి మౌలిక వసతులను కల్పించాలన్నారు.

పాఠశాలల్లో మౌలికవసతులు కల్పించి విద్యావ్యవస్థను కార్పొరేట్ విద్యా వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు పాఠశాల సుందరీకరణ వంటి పనులు అసంపూర్తిగా నిలిచి పోయాయి. తక్షణమే సొంత భవనం నిర్మించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, చేతన్ కుమార్, సురేష్, మానస, దీక్షిత, కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌ల సహకారంతో డీసీసీబీ అభివృద్ధి



డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

నవతెలంగాణ-హన్మకొండ

ఉద్యోగులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ల సహకారంతో వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతుందని చైర్మన్ మార్నెని రవీందర్‌రావు అన్నారు. బుధవారం హనుమకొండ నక్కలగుట్టలోని ఓ ప్రైవేటు వేడుక మండలంలో వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మహా జనసభ జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ రవీందర్‌రావు మాట్లాడుతూ రూ.860 కోట్లు ఉన్న ఆదాయాన్ని తమ పాలకవర్గం బాధ్యతలు చేపట్టాక రూ. 1694 కోట్ల టర్నోవర్ తీసుకొని రూ.465 కోట్ల డిపాజిట్లను ఉన్న ఎన్‌పిఏను 2.96 ఎన్‌పిఏ తీసుకొచ్చి ఈఏడాది రూ.12.90 కోట్ల లాభాన్ని తీసుకురావడం జరిగిందని వివరించారు. 42 శాఖల సంఘాలకు ఎంఎస్‌పి ప్రోగ్రాం ద్వారా 52 కోట్లతో గొడౌన్లు, పెట్రోల్‌పంపులు, కమర్షియల్ కాంప్లెక్స్, సంఘ భవనాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక రుణాలను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. సహకార సంఘాలలో పనిచేస్తున్న 28 మంది ఉద్యోగులకు హెల్త్ఇన్సూరెన్స్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు. పిఏసిఎస్ లో పేరుకుపోయిన బకాయిలు ఈసీ బ్యాలెన్స్ 100శాతం పూర్తిచేసిన ఉద్యోగులకు త్వరలోనే ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 8వ స్థానంలో ఉన్న బ్యాంకును మూడవ స్థానంలోకి తీసుకువచ్చి 27 బ్రాంచ్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కౌంటర్ నడపడానికి నిధులు అందజేయనున్నట్లు చెప్పారు. జిల్లా బ్యాంకు ప్రధాన కార్యాలయానికి మరమ్మతులు చేసి త్వరలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జిల్లామంత్రులచే ప్రారంభించనునట్లు స్పష్టం చేశారు. నందనం పిఎసిఎస్ సహకారంతో ఐనవోలు మండల కేంద్రంలో రూరల్ మార్ట్‌ను నెలకొల్పామని నాలుగు నెలలకాలంలో 80 లక్షల టర్నో వరకు చేరుకుందన్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని మిగతా సహకార సంఘాలు గ్రామీణ ప్రాంతంలో రూరల్ మార్ట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. పిఏసిఎస్‌ల ద్వారా ఏ వ్యాపారం నైనా చేసుకోవచ్చని అందుకు డిసిసి బ్యాంకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బ్యాంకు సీఈవో చిన్నారావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ నాయక్, డైరెక్టర్లు హరిప్రసాదరావు, మురళీధర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, శ్రీనివాస్ , ప్రదీప్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రంగారావు, యాదగిరిరెడ్డి ఉమ్మడి జిల్లాల డిసిఒలు జిఎం శ్రీధర్, ఎంజీఎం గురునానక్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే వ్యాపార అభివృద్ధిపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యాపారస్తులు మక్కలు, రైస్, కాటన్, చిల్లీస్, లను వరంగల్ నుండి రైల్వే వ్యాగన్ లో ఎగుమతి చేయడానికి మంచి అవకాశాలు ఉన్నాయని ఐఆర్‌టిఎస్ ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె ఆర్ కె రెడ్డి వ్యాపారస్తులకు సూచించారు. బుధవారం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే బిజినెస్ డెవలప్మెంట్ యూనిట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ డిసిఎం బసవరాజు, చీఫ్ కమర్షియల్ మేనేజర్ రమేష్ బాబు, తో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రైల్వే ఎగుమతులలో వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై సానుకూలంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఆయన గూడ్స్ షెడ్ నుండి రైల్వేలో సరుకుల ఎగుమతికి వరంగల్లో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని దీనిని వ్యాపారస్తులు వినియోగించుకోవాలని అన్నారు. రైల్వేలో ప్రీమియం ఇండెంట్ పద్ధతి అమలు వలన వ్యాగన్ల కోసం అంతకుముందే ఇండెంట్‌పెట్టిన వ్యాపారులు నష్టపోయి రోడ్డు రవాణా మార్గాలను ఉపయోగించుకుంటున్నారని ఓవర్‌లోడ్ క్లాసువలన విధించే పెనాల్టీ వలన వ్యాపారులు నష్టపోతున్నారని అంతేగాక వరంగల్ రైల్వే స్టేషన్ చుట్టూ పరిసరాలు అభివృద్ధి అయ్యి రద్దీగా మారడం వలన ఇక్కడ గూడ్స్ షెడ్ నుండి రవాణా సౌకర్యవంతంగా లేనందువలన చింతలపల్లి గూడ్స్ సైడింగ్ ను కంటైనర్ టెర్మినల్ గా మార్చితే సరుకులు రవాణాకు సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు వ్యాపారస్తులు చేసిన సూచనలను తాను పరిగణలోకి తీసుకొని వీలైనంత వరకు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టుతానని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో చాంబర్ కార్యవర్గ సభ్యులు కైలాస హరినాథ్, గౌరిశెట్టి శ్రీనివాస్ కాటన్ సెక్షన్ అధ్యక్షులు చింతలపల్లి వీరారావు , ప్రతినిధి కూకట్ల సత్యనారాయణ , చిల్లీస్ సెక్షన్ కార్యదర్శి లోలకపురి సురేందర్, సంయుక్త కార్యదర్శి మిలన్ కె.షా,ఎక్స్ పోర్ట్ అండ్ ఇంపోర్ట్ సెక్షన్ ప్రతినిధి అభిషేక్ చౌదరి ,చాంబర్ సలహాదారు వెల్ది చక్రధర్ , అడ్తి సెక్షన్ కోశాధికారి దొంతుల సంతోష్, ప్రముఖ రైస్ ఎగుమతిదారు నకిరేకంటి రాంమూర్తి , చాంబర్ సంబందిత సెక్షన్ ల కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం : జంగా



నవతెలంగాణ-కాజీపేట

రానున్న ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, త్రినగారాల్లో ఒకటైన కాజీపేట ప్రాంతం అభివద్ధికి గ్రామాల దూరంలో ఉందని ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. కాజీపేట పట్టణంలో పశ్చిమ నియోజకవర్గ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జంగా రాఘవరెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాజీపేట పట్టణ ప్రజలు అంతర్గతరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థసరిగ్గా లేక అనేక సమస్యలతో బాధపడుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. తొమ్మిదేళ్లలో పాలనలో కాజీపేట పట్టణ అభివద్ధి కొరకు ఏం చేశారని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. త్రినగరాల్లో ఒకటైన కాజీపేట మండల కేంద్రంగా ఏర్పాటయి సంవత్సరాలు గడుస్తున్న వంద పడకల ఆస్పత్రి, జూనియర్ కళాశాల ఏర్పాటు చేయలేదన్నారు.

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాకుండా కేంద్రంలోని బీజేపీ,రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు కుట్రపూ రితంగా వ్యవహరిస్తున్నాయని , రెండు పార్టీల వైఫల్యం కారణంగానే కాజీపేటకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. కోచ్‌ఫ్యాక్టరీ వస్తే స్థానికంగా ఉన్నటువంటి వేలాదిమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కనీసం కాజీపేటలో బస్టాండ్ కూడా ఏర్పాటు చేయడంలో విఫలం చెందారని విమర్శించారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి, అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రమా రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ సందెల విజయ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇదేనా బంగారు తెలంగాణ : దొంతి

నిరుపేదలు సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే రూ.5 లక్షలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

బంగారు తెలంగాణ సాధిస్తామంటూ నాలుగు కోట్ల ప్రజల ఆశలను ఆకాంక్షలను వమ్ముచేస్తూ నాలుగు కుటుంబాలు కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మాజీఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆరోపించారు. బంగారు తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని భోజేరు, పుల్లయ్యబోడు గ్రామాల మీదుగా జోడో సే జూడో యాత్ర సాగింది, భోజరు కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మంగళహారతులతో వీర తిలకం దిద్ది కోలాటాలతో నత్యం చేస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నిరుపేదలు సొంత స్థలంలో ఇండ్లు నిర్మించుకుంటే 5 లక్షల రూపాయలు నిర్మాణానికి ఇస్తామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అమలు చేస్తామన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, నిరుపేదలు సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే రూ.5 లక్షలు నిర్మాణానికి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగి లి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, తప్పెట ర మేష్ మండల ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్, ప్రధాన కార్యదర్శ మంచాల సదయ్య, నియోజకవర్గ కార్యదర్శి రూపిక శ్రావణ్ కుమార్ ,మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకి సమ్మె నోటీసు ఇచ్చిన జీపీ సిబ్బంది



నవతెలంగాణ-సంగెం

తెలంగాణ గ్రామ పంచాయతీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది మొత్తాన్ని వెంటనే పర్మనెంట్ చేయాలనీ, సంగెం మండల కారోబార్స్, సిబ్బంది జేఏసీ అధ్యక్షులు పోశాల రమేష్, ప్రధాన కార్యదర్శి గుగులోతు సుమన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీఓ ఆఫీస్‌వరకు గ్రామ పంచాయతీ సిబ్బంది భారీర్యాలీ నిర్వహించి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావుకి సమ్మె నోటీసు అందించారు.గ్రామ పంచాయతీ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ, జీఓ నం. 51 ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలనీ,జీపీ కారోబార్స్, బిల్ కలెక్టర్ల ను పంచాయతీ కార్యదర్శికి అసిస్టెంట్‌గా నియమించాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లకు 19,500 సిబ్బందికి రూ.15,600లు చెల్లించాలని డిమాండ్ చేసారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే జులై 6 వ తారీకు నుండి రాష్ట్ర మంతటా నిరవధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధోనికెల వెంకటేశ్వర్లు,వళ్లెం సుధన్‌రెడ్డి, జాటోతూ నరేందర్, బోనాల రాజు,ధర్మపురి దశరథం, హంస చలపతి, బొమ్మేరరవి, బోనాల రాజు,యాకుబ్, కల్పన, కొయ్యల రేణుక పాల్గొన్నారు.

కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యనందించాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రాథమిక విద్య నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్య వరకు ప్రభుత్వం ఉచిత విద్యను అందించాలని సమ సమాజ విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు వెల్దండి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పొందుపరిచిన విధంగా కేజీ టు పీజీ వరకు సమాజంలోని ప్రతి వ్యక్తికి ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో 20శాతం నిధులను కేటాయించి, యూనివర్సిటీలతో సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల నిర్వహణ ఆర్థిక భారాన్ని ప్రభుత్వమే మోయాలన్నారు. అధికంగా ఇంజనీరింగ్,మెడిసిన్,డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రైవేటుకు అనుమతించడం సరైనపద్ధతి కాదని విమర్శించారు. ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ మంజూరు చేయడం ద్వారా ఆర్థిక భారం మోయడం,విద్యా వ్యవస్థలో లోపంగా భావించాలన్నారు. యాజమాన్య కోట,కన్వీనర్ కోట సీట్ల భర్తీల విషయంలో పారదర్శకం లేదని విమర్శించారు. ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారనేది ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ప్రతి విద్య సంవత్సరంలో వేలాది ఇంజనీరింగ్ సీట్లు పూర్తికాకపోవటం ద్వారా ఉపాధ్యా యులను భర్తీ చేయలేక, విద్య వ్యవస్థనాణ్యత ప్రమాణాలు దెబ్బతింటున్నాయని హెచ్చరించారు. ఇలా ఉత్తీర్ణశాతం తగ్గిపోతు, ఆర్థిక ఆరోగ్యం సమయం వధా కాకుండా ఎంట్రన్స్ పరీక్షలను రద్దు పరచాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగ భర్తీ వలన రిజర్వేషన్ వర్గాలకు రిజర్వేషన్ల అమలు లేక నష్టపోతున్నారని, విద్యాసంస్థల భవనాలు హాస్టల్లో భవనాలు నిర్మాణాలు చేపట్టి రెగ్యులర్ బోధన బోధ నేతర సిబ్బందిని నియమించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

30న ఎంఎస్‌పీ జిల్లా స్థాయి మహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సంగెం

జూన్ 30న ఎంఎస్‌పి ఆధ్వర్యంలో పరకాలలో జరుగు జిల్లా స్థాయి సన్నాహక మహాసభ విజయవంతం చేయడం కొరకై బుధవారం కరపత్ర ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువసేన మాజీ జిల్లా అధ్యక్షులు చాతల్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయ నేతలు మంద కుమార్ మాదిగ,వేల్పుల సూరన్న మున్నూరుకాపు, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్‌మాదిగ హాజరై మాట్లాడుతూ వర్గీక కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయుట కొరకై మహాసభలలో భాగంగా పరకాలలో జిల్లా స్థాయి సన్నాహక మహాసభ ను జూన్ 30న నిర్వహించడం జరు గుతుంది ఈ మహాసభకు మండల పరిధిలో ఉన్న విద్యార్థులు, యువకులు, పెద్దలు, మహిళలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సప్పండ వర్గాల ప్రజలంతా కూడా ఏకమై తరలిరావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పసునూరి ఎల్లయ్య మాదిగ,చిర్ర సునీల్ మాదిగ,మెట్టుపెల్లి షెడ్రెక్ మాదిగ,మెట్టుపెల్లి సునీల్ మాదిగ,మెట్టుపెల్లి స్వామి మాదిగ,కోడూరి రాజేష్ మాదిగ,పొడేటి యకయ్యమాదిగ,చిర్ర బాబు మాదిగ, గుండేటి ప్రవీణ్ మాదిగలు హాజరయ్యారు.

నవోదయకు బ్రిలియంట్ విద్యార్థి పార్థు ఎంపిక

అధ్యాపక బృందం అభినందన



నవతెలంగాణ-ములుగు

ఇటీవల విడుదలైన నవోదయ విద్యాలయం ఫలితాలలో ములుగు పట్టణానికి చెందిన బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థి పార్థు 6 వ తరగతికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థి పార్థు వారి తండ్రిని పాఠశాల యాజమాన్యం ఎండి హఫీజ్, కోటిరెడ్డిలు బుధవారం సన్మానించారు. విద్యార్థులు పోటీ పరీక్షలలో పోటీపడి అగ్రగామిగా ఉండాలని, మిగతా విద్యార్థులు కూడా కాంపిటేటివ్ పరీక్షల్లో రాణించాలన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను కూడా సన్మానించారు.

మొక్కలు నాటే స్థలంను పరిశీలన



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని అన్నారం బ్యారేజ్ పక్కన ఉన్న ఇరిగేషన్ శాఖకు చెందిన ప్రభుత్వ భూములలో హరితహారం కింద బ్లాక్ ప్లాంటేషన్ పద్ధతిలో మొక్కలు నాటుటకు ఎంపిక చేసిన స్థలంను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ దివాకర పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్, డిఈ సాయిలు, ఏఈపిఆర్ రవీందర్, ఎంపీఓ ప్రసాద్, ఏపీవో ఈజీఎస్ రమేష్, పంచాయతీ కార్యదర్శి మంజూరు నవాజుద్దీన్, టెక్నికల్ అసిస్టెంట్ మధుకర్, తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ, ప్రజల అనుసంధాన కర్తలు సర్పంచ్‌లు

జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు

ప్రభుత్వం, ప్రజలకు మధ్యన అనుసంధాన కర్తలు సర్పంచ్‌లు అని ములుగు జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ములుగు మండలంలోని బీఆర్ఎస్ సర్పంచ్‌లతో జడ్పీ చైర్మన్ బుధవారం ప్రత్యేక సమావేశమయ్యారు. వారి సమస్యలను అతి త్వరలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వానికి చేరేలా, సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్‌లకు మహార్దశ వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఏనాడు గ్రామాలలో ఇంత అభివృద్ధి జరుగలేదని అన్నారు. సర్పంచ్‌లు ఎవరు అధైర్య పడొద్దని, వారికి ఏ సమస్య ఉన్న నేరుగా తనను కలువవచ్చునని భరోసా ఇచ్చారు. ప్రతి సర్పంచ్‌కు పార్టీలో సముచితస్థానం ఉంటుందని అన్నారు. గ్రూపు రాజకీయాలు చేస్తే అధిష్టానం చూస్తు ఊరుకోదని అన్నారు. జడ్పీ చైర్మన్ వెంట రైతు బంధు జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్ష కార్యదర్శులు భూక్య పవన్‌నాయక్, దాసరి రమేష్, ఇంచర్ల సర్పంచ్ మోరె రాజయ్య, బరిగలోని సర్పంచ్ గరిగే లత నర్సంగ రావు, మదనపల్లి సర్పంచ్ రాంనాయక్, రాంచంద్రాపూర్ సర్పంచ్ హట్కారి కల్పన రూప్ సింగ్, గూర్తుర్ తండా సర్పంచ్ తిరుపతి, కొత్తూరు సర్పంచ్ పారిజాతం వెంకటస్వామి, కొడిశెల కుంట సర్పంచ్ బానోతు మంజుల యాక్ నాయక్ , పంచోత్కులపల్లి సర్పంచ్ మాలోతు రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

విధుల పట్ల అంకితభావంతో పనిచేయడం వల్లే ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారని ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి సారంగపాణి మొట్లపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరసింహస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయంలో ఎస్‌జిటియు మండల అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల విద్యా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందిన వారిని సన్మానించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో మరింత అంకితభావంతో పనిచేసే రాష్ట్రస్థాయిలో అవార్డులు అందుకోవాలన్నారు. ఉత్తమ ఉద్యోగులగా అవార్డులు పొంది మిగతా ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అనంతరం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపికైన మెట్టుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన వకులాభారణం విష్ణుమూర్తి, ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన వేములపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన డి స్వర్ణలత, ఉత్తమ ఎంఆర్సి ఉద్యోగిగా ఎంపికైన మండల విద్యా వనరుల కేంద్రంలో సమన్వయకర్తగా పనిచేస్తున్న అరెల్లి చంద్రమౌళిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సదానందం, రాజు, నాగేందర్, ఎంఆర్సి సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఘనంగా పీవీ నరసింహారావు జయంతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ పాల్గొని మాట్లాడారు. మంథని నియోజకవర్గానికి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానమంత్రిగా పదవులు చేపట్టారన్నారు. ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు అందించడం జరిగిందని, దేశ ప్రధానిగా వారు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు ఈ దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాయని అన్నారు. 13 భాషలు మాట్లాడగల బహుభాషా కోవిదులని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు కషి చేస్తామని తెలిపారు. జెడ్పిటీసీ గుడాల అరుణ- శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, కాంగ్రెస్ సీనీయర్ నాయకులు కోట సమ్మయ్య, రాంమోహన్, ఎన్ ఎస్ యు మండల అధ్యక్షులు రంజిత్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు బండెల సత్యమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు క్రిష్ణ మోహన్, ముఖీద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ జన్ను విజయ కుమార్ ఆధ్వర్యంలో పివి నరసింహారావు జయంతి ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. వేముల రమేష్ డాక్టర్ బి శ్రీనివాస్, డాక్టర్ పి రాజు, జి రమేష్, సిహెచ్ రాజేందర్, పరుశురాములు, ఎం మహేష్, కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది ఏ వేణుగోపాల్, బి వెంకటయ్య, కే రవీందర్, ఎస్ కే కరీంబి, కే భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా హాస్పిటల్‌లో రక్తదానం : బీజేవైఎం

నవతెలంగాణ- ములుగు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా బీజేవైఎం ములుగు మండల అధ్యక్షులు జక్కుల కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఆస్పత్రిలో రక్తదానం ఏర్పాటు చేశారు. ములుగు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ జగదీష్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాలు రక్తం అందక మరణించడం జరుగుతుందని అన్నారు. యువత రక్తదానం చేయడంలో ముందుండి ఆదర్శవంతంగా ఉండాలని అన్నారు. కార్పొరేట్ హాస్పిటల్ వ్యవస్థలో ఒక యూనిటీ రక్తానికి 1200 నుండి 1500 రూపాయలు తీసుకుంటూ రక్తాన్ని వ్యాపారంగా చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదానం చేయడం వల్ల పేద ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. ములుగు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి రంజిత్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు గంగుల రాజకుమార్ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు బెల్లంకొండ వినోద్ రంజిత్, పవన్ కార్తీక్ అవినాష్ దినేష్ ప్రవీణ్ నాగ సాయి మహేష్ రాజు కుమార్ తదితరులు 30 మందికి పైగా పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి సీఎం కానున్న కేసీఆర్

మాజీ పార్లమెంట్ సభ్యుడు అజ్మీరా సీతారాం నాయక్

తెలంగాణ ఆచరణలను దేశం అనుచరిస్తుంది

జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ- ములుగు

ముచ్చటగా ముడోసారి తెలంగాణ రాష్ట్రానికి కేసిఆర్ ముఖ్యమంత్రి కానున్నారని మాజీ ఎంపి అజ్మీరా సీతారాం నాయక్ జోస్యం చెప్పారు. ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో స్థానిక జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతితో కలిసి భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ బోపాల్ లోముఖ్యమంత్రికేసిఆర్ పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ రాజ్యాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌ను చూసి ఓర్వలేక ప్రధాని మోడీ నిదించడం సబబు కాదన్నారు. కేవలం ముఖ్యమంత్రి కేసిఆర్ దేశవ్యాప్తంగా వస్తున్న ప్రజాదరణను



చూసి ఓర్వలేకనో మోడీ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రైతులను మోసం చేసే చట్టాలు వ్యవసాయ రంగాన్ని నాశనంచేసే నల్ల చట్టాలు కావాలంటే రానున్న రోజులలో ప్రజలు బిజెపికిఓటు వేయాలని,లేదంటే రైతులకు రైతు బందు లాంటి వ్యవసాయ పెట్టుబడులు ఇచ్చే ప్రభుత్వం కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. దేశంలో ప్రజలు కష్టపడుతుంటే అదానీ, అంబానీ లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అప్పజెబుతూ ప్రజలను నరేంద్ర మోదీ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. ములుగు జిల్లాలోని ఆసియాలోనే అత్యంత ప్రాధాన్యం పొందిన గిరిజన జాతరను జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ ఎంపిలు తొమ్మిది సంవత్సరాలుగా పోరాటం చేస్తుంటే బిజెపి పట్టించుకోవడం లేదన్నారు. ఎవ్వరెన్ని ప్రయత్నాలు చేసిన సిఎం కేసిఆర్‌ను ఆపలేరని దేశవ్యాప్తంగా కేసిఆర్ ప్రభంజనం మొదలైందన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ ఆచరణలను దేశం అనుసరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని విధాలుగా నిధుల కొరత పెట్టినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పౌరునికి సంక్షేమ పథకాలు అందిస్తూ దేశానికి రోల్ మాడల్‌గా నిలిచిందన్నారు. బిజెపి అసమర్థత మూలంగానే దేశంలో ఎన్నో రాష్ట్రాలలో ఎమ్మెల్యేలు, ఎంపిలు వంటివారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. రానున్న రోజులలో బిజెపికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. భూపాలపల్లి రైతు బందు కమిటి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, వెంకటాపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రుణాలు అందించడంలో వేగం పెంచాలి

జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు

జిల్లాలో మత్స్య పరిశ్రమలకు రుణాల అందించడంలో బ్యాంకులు వేగం పెంచాలనీ జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో ఈ ఏడాది మార్చి తో ముగిసే త్రైమాసికానికి సంబంధించి బ్యాంకుల జిల్లా డిసిసి,డిఎల్‌ఆర్సి సమీక్షా సమావేశం బుదవారం జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇప్పటివరకు పంట రుణాలు, పీఎంఈజీబీ రుణాలు అందించడంలో బ్యాంకులు ముందు ఉన్నాయని సంతప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు అమలుపత్రంలో బ్యాంకుల పాత్ర కీలకమని తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఈ వర్షాకాల సీజన్లో సకాలంలో పంట రుణాలు అందించాలని సూచించారు. ఇతర ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్లు ముందుండాలన్నారు.ఈ సమావేశంలో నాబార్డు డీడీఎం రవి చైతన్య, ఆర్‌బీఐ ఎల్‌డీవో తాన్యా సంగ్మా, ఎస్‌బీఐ ఆర్‌ఎం అబ్దుల్ రహీం, ఏపీజీవీబీ ఆర్‌ఎం శ్రీధర్‌రెడ్డి,ఎల్డిఎం టి రాజ్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ నాగ పద్మజ, అన్ని బ్యాంకుల అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భూక్య దేవ్ సింగ్ పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పలువురు బాలిక కుటుంబాలను ప్రజాసేవకులు భూక్య దేవ్ సింగ్ బుధవారం పరామర్శించారు. మండలం లోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన ఇస్లావత్ బుచ్చమ్మ ఇల్లు నాలుగు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైపోయి సర్వస్వం కోల్పోవడంతో వారికి 25 కేజీల బియ్యంతో పాటుగా దుప్పట్లు అందించారు. ముద్ర బోయిన చంద్రమ్మ ఒంటరి మహిళ,వారి ఇల్లు పాక్షికంగా కాలడంతో వారికి 25 కేజీల బియ్యంతో పాటు దుప్పట్లను అందించారు. మొద్దుల గూడెం గ్రామానికి చెందిన .భూక్య పాపమ్మ అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.సామాజికవేత్త దొంతి విజేందర్ రెడ్డి,యువ నాయకులు శ్రీకాంత్, రమేష్, రాజు, గణేష్, తేజ, అరవింద్, సందీప్, వంశీ, ఆనంద్, పనిందర్, తదితరులు పాల్గొన్నారు.

పోరిక గోవింద నాయక్ పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ బుధవారం పలువురు మతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చల్వాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోడిగ రఘువీర్ తండ్రి సాంబయ్య ఇటీవల మరణించగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి సాంబయ్య నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం ప్రకటించారు. అనంతరం మొద్దుల గూడెం గ్రామానికి చెందిన భూక్య పాపమ్మ చనిపోగా ఆమె చిత్రాపటానికి పూలమాలేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. గాంధీ నాగర్ గ్రామానికి చెందిన మాలోత్ చెందు-వర్ష కుమారుడు రాహుల్ ప్రమాధవశాత్తు చెరువులో పడి మరణించగా బాధిత కుటుంబం చెందు వర్షను పరామర్శించారు. సర్పంచ్ ఈసం సమ్మయ్య,మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు మోహన్ రాథోడ్, బి.ఆర్.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లాకవత్ నరసింహ నాయక్,మోడల్ స్కూల్ చైర్మన్ రెండ్ల సంతోష్,మండల ఉపాధ్యక్షులు చుక్క గట్టయ్య, గ్రామ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి బైకానీ ఓదెలు, కొండా రమేష్,రేండ్ల శ్రీనివాస్, కొంపెల్లి కష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ అహ్మద్ పాషా ఆర్థికసాయం

నవతెలంగాణ-ములుగు

మండలంలోనీ కాసిందేవి పేట గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఎండి రియాజ్ కటుంబాన్ని గ్రామ సర్పంచ్ ఎండి అహ్మద్ పాషా బుధవారం పరామర్శించి రూ.2500 ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఏలూరి దేవేందర్ రెడ్డి, రాములు, గ్రామ పెద్దలు ఇనుముల సుధాకర్, ఎండి రహీం, ఎండి అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పరామర్శ

నవతెలంగాణ - ములుగు

నిరుపేద మతుడి కుటుంబానికి సాయం అందించిన ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు. ములుగు జిల్లా కేంద్రం గడిగడ్డకు చెందిన పాముకుంట్ల స్వామి ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా బుధవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు రూ.2 వేలు అందించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన మద్యం లోడ్ డీసీఎం

ఇద్దరికి తీవ్రగాయాలు..

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రానికి మద్యం సరఫరా చేస్తున్న డీసీఎం ద్విచక్ర వాహనం నుఢీకొట్టిన ఘటనలో వ్యక్తి ప్రాణాపాయస్థితిలో ఉండగా మరో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన బుధవరాం చోటుచేసుకుంది. చిట్యాల గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల గ్రామానికి చెందిన చిలుముల రాజేష్, తోటి మిత్రుడు పృథ్వితో కలిసి తన ద్విచక్ర వాహనంపై పరకాలకు వెళుతున్నాడు. ఈ క్రమంలో రేగొండ మండలం దమ్మన్నపేట శివారులో ఎదురుగా పరకాల నుండి చిట్యాల వస్తున్న డీసీఎం ఢీ కొట్టింది. బాధితులకు తీవ్ర గాయాలైనా సదరు డీసీఎం డ్రైవర్ పట్టించుకోకుండా వెళ్లడం జరిగింది. తీవ్ర గాయాలపాలైన రాజేష్‌ను ఎంజీఎంకు తరలించగా అక్కడ సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్ నిమ్స్ తరలించినట్లు తెలిపారు.

పట్టించుకోని పోలిస్ యంత్రాంగం

అధికారులు అండదండలతో మండల కేంద్రానికి వచ్చి బ్రాందీ షాపులో రూ.10లక్షల విలువైన మద్యాన్ని డంపు చేసి దర్జాగా వెళ్ళిపోయినా పోలీసు



యంత్రాంగం పట్టించుకోకవడం పట్ల గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాన్ని కారణమైన డీసీఎం బ్రాందీ షాప్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే చిట్యాల మండల కేంద్రంలోని బ్రాందీ షాపులు ముందు ధర్నా చేస్తామని గ్రామస్తులు కె నరేందర్, నేపాలి, రాజేష్, బుర్ర నాగరాజు, కటుకూరు రాజేందర్, బండిరాజు గుండా సురేష్ హెచ్చరించారు.

వ్యాచరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి

విద్యాశాఖ జిల్లా క్వాలిటీ

కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు

పఠనొత్సవంలో విద్యార్థులకు వ్యాచరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు. పఠనోత్సవం కార్యక్రమం అమలు తీరును పరిశీలించడానికి క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి బుదవారం రామచంద్రపురం ప్రాథమిక పాటశాల, కోయాగుడెం ఉన్నత పాఠశాల, భూపాల్ నగర ఉన్నత పాఠశాల ను సందర్శించారు. పాఠశాల గ్రంథాలయాలు, కాల నిర్ణయ పట్టిక లు, పఠనోత్సవం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లోని ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థుల వరకు విధిగ చదువు (పఠనోత్సవం) కార్యక్రమంను జూలై చివరి వరకు అమలు చేయాలని కోరారు. ప్రతీ తరగతికి ప్రతీ రోజు గ్రంధాలయం పీరియడ్ కేటాయించాలని, వారంలో మూడు రోజుల తెలుగు, రెండు రోజులు ఆంగ్లం , ఒక రోజు హిందీ విషయాలకు ఈ పీరియడ్‌ను కేటాయించాలని చెప్పారు. గణితం సైన్స్,



సోషల్ పీరియడ్‌లలో కూడా మొదటి 10 నిమిషాలు విద్యార్థులు చదవడానికి అవకాశం ఇవ్వాలని చెప్పారు. ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు విద్యార్థుల చేత గ్రంథాలయ కమిటి ఏర్పాటు చేయాలని, ఉన్నత పాఠశాల లో 6 నుండి 9 వ తరగతి వరకు తరగతి వారీగా కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ శని వారం విద్యార్థులకు పఠన పోటీలు నిర్వహించాలని, ప్రతీ మూడవ శనివారం జరిగే తల్లి తండ్రుల సమావేశంలో విద్యార్థుల చేత పఠన కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. తల్లి తండ్రుల నుండి, దాతల నుండి పుస్తకాలని సేకరించాలి,పాటశాల లో జరిగే కార్యక్రమం కు విద్యభిమానులని ఆహ్వానించాలన్నారు. పిల్లల జన్మ దినం రోజున పుస్తకాన్ని బహుమతిగా ఇవ్వాలని చెప్పారు. జూలై 10 నుండి 15 వరకు అన్ని పాటశాలలో గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించాలని చెప్పారు.

రైతుబంధును ఓల్డ్‌లో పెట్టిన బ్యాంకర్లపై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్

నవతెలంగాణ-ములుగు



రైతుల పంట రుణమాఫి కాకపోవడంతో బ్యాంకులు రైతుల ఖాతాలను హెూల్డులో పెడుతూ రైతుల ఖాతాల్లోని డబ్బులను తీసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న బ్యాంకర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాజేందర్ గౌడ్ హాజరై మాట్లాడారు. లక్ష రూపాయల పంట రుణమాఫి నెరవేర్చకపోవడంతో రైతుల తీసుకున్న పంట రుణాలకు వడ్డీలు ఎక్కువై రుణాన్ని కట్టలేని స్థితిలో ఉన్నారని అన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు డబ్బులు, రైతు బంధు డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్న డబ్బులను తీసుకోకుండా హెూల్డులో పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వెంటనే బ్యాంకర్లు కూడా రైతు ఖాతాలను హెూల్డు నుండి తొలగించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం రైతు పంట రుణమాఫి వెంటనే చేయాలని కోరారు. లేదంటే బ్యాంకుల ఎదుట ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, నల్లెళ్ళ భరత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జంపాల ప్రభాకర్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతానిప్పుల బిక్షపతి, ములుగు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లావుల అశోక్, ఎస్.సి.సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, మైనారిటీ మండల అధ్యక్షులు ఎండి. షకీల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఓం ప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగరాజు, సీనియర్ నాయకులు గుంతోజు శంకర్, యూత్ నాయకులు పాల్గొన్నారు.



విత్తనాల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలి

కాటారం డిఎస్పీ రాంమోహన్ రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఖరీఫ్ ప్రారంభమైన నేపథ్యంలో మండల రైతులు విత్తనాల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని కాటారం డిఎస్పీ రాంమోహన్ రెడ్డి సూచించారు. బుధవారం కాటారం సిఐ రంజిత్‌రావు, కొయ్యూర్ ఎస్ఐ నరేశ్‌తో కలసి మండలంలోని వళ్లెంకుంట గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. మన గ్రోమోర్, అగ్రోస్ రైతు సేవ కేంద్రాల్లో నకిలీ విత్తనాలు అమ్మకాలు చేయవద్దని, అమ్మితే చర్యలు తప్పవని దుకాణ యజమానులను హెచ్చరించారు. ప్రతి డీలరు విత్తన వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో పొందుపరచాలని, అంతే కాకుండా విత్తన కంపెనీ యొక్క సోర్స్ సర్టిఫికేట్ వున్న వాటినే విక్రయించాలని సూచించారు. సోర్స్ సర్టిఫికేట్ లేని విత్తనాలు అమ్మిన కనీస ధరకంటే ఎక్కువ అమ్మిన లేదా విత్తనాల కత్రిమ కొరత సృష్టించిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి రైతు బాధ్యతగా బిల్లు తీసుకొని పంట కాలం అయిపోయే వరకు బిల్లు, విత్తనం సంచులను దాచుకోవాలన్నారు. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరం రమేష్,రైతులు పాల్గొన్నారు.

కాల్వల మరమ్మతు పనులు ప్రారంభం

నవ తెలంగాణ-గోవిందరావుపేట

లక్నవరం చెరువు ప్రధాన కాలువలకు మరమ్మత్తులకు గురువారం పూజా కార్యక్రమాలతో పనులు ప్రారంభం చేయనున్నట్లు చెరువు ఏఈ క్రాంతి తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం క్రాంతి విలేకర్లతో మాట్లాడుతూ లక్నవరం చెరువు ప్రధాన కాలువైన రంగాపురం కోట కాలువ నరసింహ కాలువ శ్రీరాంపతి కాలువలకు ప్రభుత్వ నిధుల నుండి కోటి రూపాయలు మంజూరి అయినట్లు తెలిపారు. ఈ పనులను గురువారం ఎమ్మెల్యే సీతక్క పూజా కార్యక్రమాలతో ప్రారంభించనున్నట్లు తెలిపారు. గాంధీనగర్ సమీపంలోని కోట కాలువ వద్ద పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమాలకు జడ్పిటిసి తుమ్మల హరిబాబు ఎంపీపీ శ్రీనివాసరెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. రైతులు కూడా హాజరై కార్యక్రమాన్ని వీక్షించాలని సూచించారు.

జీపీ సిబ్బంది జెఏసి సమ్మె నోటీస్

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు బుదవారం మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు చెందిన కారొబార్ సిబ్బంది మండల ఇంచార్జ్ ఎంపీడీఓ పి.శ్రీనివాస్‌కు సమ్మె నోటీసును అందజేశారు. జిల్లా సంఘం సభ్యులు చీకుర్తి కొంరెల్లి, మండల అధ్యక్షుడు బోడ ఆదినారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మద్దెల లక్ష్మయ్యతో పాటు సీఐటియూ మండల నాయకుడు ఎల్పీ ముత్యాలు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సెంటర్ నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చి ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాస్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కరొబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం జీఓ 60 ప్రకారం చెల్లించి అర్హత కలిగిన సిబ్బందికి పదోన్నతి కల్పించాలన్నారు. లేని పక్షంలో జులై 6 నుండి సమ్మెకు వెల్లనున్నట్లు తెలిపారు. పి.శ్రీనివాసాచారి, జి.మహేష్, గుండం పాపారావు, శ్రీనివాసరావు, రాము, పూజరి గణేష్, లంజపెల్లి రవిలు పాల్గొన్నారు.

యువత క్విజ్ కాంపిటేషన్ లో పాల్గొనాలి

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టత్మకంగా నిర్వహించబోయే రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ లో యువత పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. జులై 1,2,3 తేదీల్లో జరుగు క్విజ్ కాంపీటేషన్ లో విజేతలైన యువతకు స్కూటీ, ల్యాప్ టాప్, ఐ ఫోన్, పవర్ బ్యాంక్, స్మార్ట్ ఫోన్, స్మార్ట్ వాచ్, హార్డ్ డ్రైవ్, ఇయర్ ఫోన్‌లు యువత గెల్చుకునే అవకాశాలున్నాయన్నారు. సంవత్సరాల తరబడి ఉద్యోగ నోటిఫికేషన్లు లేక పోటీ పరీక్షల పేపర్లో లీక్ చేసి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్, మెరుగైన ఉన్నత విద్య కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ ఖాన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ. హిదాయతుల్లా, సీనియర్ నాయకులు యానయ్య భగవాన్‌రెడ్డి, హరికృష్ణ, నగేష్ పాల్గొన్నారు.



కొత్తమల్లూరులో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్త మల్లూరు గ్రామంలో బుదవారం హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు వైద్యాధికారి యమున తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని 53 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఇద్దరు మలేరియా వ్యాధిగ్రస్తులను గుర్తించి ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు వైద్యురాలు తెలిపారు. శిబిరంలో పీహెచ్ఎన్ శైలజ, హెచ్వీ.ముత్తమ్మ, ఆవలు పాల్గొన్నారు.

ఓరుగల్లు కీర్తి కిరీటం పీవీ నర్సింహారావు





నవతెలంగాణ-హనుమకొండ

ఓరుగల్లు కీర్తి కిరీటం బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు అని కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బుధవారం103వ జయంతి సందర్భంగా హనుమకొండ బస్టాండ్ వద్ద ఉన్న పీవీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఓరుగల్లు కీర్తి కిరీటం పీవీ నరసింహరావు గారు అని, తెలుగువాడు, అందులో తెలంగాణోడు దేశ ప్రధాని పదవి చేపట్టడం అందరికి గర్వకారణమని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. పీవీ 103వ జయంతి సందర్భంగా హనుమకొండ బస్టాండ్ వద్ద ఉన్న పీవీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాటాడుతూ దేశంలో జరిగిన ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు పీవీ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి విశేషమైన కృషి చేసిన ఆర్థికవేత్త పీవీ అని కొనియాడారు. నేటి భారత ఆర్థిక వ్యవస్థకు పునాదులు నాడు పీవీ వేసినవేనని గుర్తు చేశారు. కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా బహుబాషా వేత్తగా, సాహితీవేత్తగా, రచయితగా బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ అని కొనియాడారు. విదేశాంగ విధానంలో నూతన అధ్యాయాన్ని పీవీ లిఖించారని తెలిపారు.

తెలంగాణ బిడ్డగా, శాసనసభ్యుడి నుంచి దేశ ప్రధానిగా ఎదిగిన మన బిడ్డ పీవీ అని అన్నారు. మన పీవీని ఘనంగా స్మరించుకోవాలనే 2020-21 సంవత్సరం పొడవునా తెలంగాణ ప్రభుత్వం పీవీ శత జయంతిని నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో సంస్కరణల్లో భాగంగా భూ పరిమితి చట్టాన్ని తెచ్చితన భూమిని సైతం దానం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పీవీ నరసింహరావు అని అన్నారు. సాంకేతికత, సంస్కరణలు, సామాజిక అంశాలతో పాటు విదేశాంగ విధానం, పరిశోధనలు, దేశ భద్రత, అణు పరిశోధన పలు రంగాల్లో పీవీ తనదైన ముద్ర వేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి పి.వి. నరసింహరావుకు భారతరత్న ఇవ్వాలని, పీవీ చిత్ర పటమును పార్లమెంటులో పెట్టాలని, కేంద్రీయ యూనివర్సిటీకి పి.వి. నరసింహరావు పేరు పెట్టాలని అసెంబ్లిలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. పీవీ జన్మించిన లక్నెపల్లి, పెరిగిన వంగర గ్రామాల్ని పర్యాటక ప్రాంతాలుగా తెలంగాణ ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని అన్నారు. అంతేకాకుండా నెక్లెస్‌రోడ్ పేరును పీవీ మార్గ్‌గా తెలంగాణ ప్రభుత్వం మార్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, డాక్టర్ హరిరమాదేవి, ఏకశిల సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భారత ఆర్థిక సంస్కరణల పితామహుడు స్వర్గీయ పివి.నరసింహారావు నూట రెండో జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు.హనుమకొండ బస్టాండు జంక్షన్ జెయన్ స్టేడియంవద్ద గల పివి.నరసింహారావు కాంస్య విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాన్ని కెప్టెన్ లక్ష్మీకాంతరావు సారథ్యంలోని ఏకశిల విద్యా సంస్థల సంఘం నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక సంఘం అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ పివి.రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా,భారత ప్రధానిగా గొప్ప పేరు పొందిన అరుదైన నాయకుడిగా అభివర్ణించారు. ముఖ్యమంత్రిగా దేవాదాయ ధర్మాదాయ చట్టాన్ని తెచ్చి అనేకమంది పేద బ్రాహ్మణులను ఆదుకున్నారని దానకి తోడుగా దేవాలయాల ఆస్తులు పరులపరం కాకుండా కపాడారని తెలిపారు.

చివరి వరకు కాంగ్రెస్ వాదిగా వున్న ఆయనను కాంగ్రెస్ సరిగాగుర్తించలేదని అభిప్రాయపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం పివి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన పివి స్వస్థలం వంగరలో చేపట్టిన కార్యక్రమాలు మందకొడిగా సాగుతున్నాయని వాటిని పూర్తి చేయాలని కోరారు.

పివి సోదరుని కుమారుడు సీనియర్ జర్నలిస్టు పివి మదన్‌మోహన్ మాట్లాడుతూ పి.వి.చేపట్టిన సరళీకత విధానాల వల్ల సాంకేతిక రంగంలో మనదేశం ప్రత్యేకమైన గుర్తింపు పొందింది.ప్రపంచ దేశాలలో వివిధ హెూదాల్లో స్థిరపడ్డ భారతీయులకు ఆర్థిక సంస్కరణల ఎంతగానో ఉపకరిం చాయని ఇరవై ఏళ్లకుపైగా పివి ప్రభుత్వం కొనసాగిస్తున్న విధానాలను నేటి ప్రభత్వాలు అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పివి జయంతి 28 జూన్ వర్ధంతి డిసెంబరు 23 న ప్రభుత్వం నిర్వహించే విధంగా గెజిట్ రావలసిన అవసరం వుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఏడి లక్ష్మన్, సామాజిక కార్యకర్త నిమ్మల శ్రీనివాస్, ధర్మతేజగ్యాస్ అధినేత రాజిరెడ్డి, వెల్దండి రంగారావు వద్దిరాజు సాయిరాం పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశానిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ

హనుమకొండ చౌరస్తా : హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు దివంగత మాజీ ప్రధాని, తెలుగుజాతి ముద్దుబిడ్డ కీ ?? శే ?? పీవీ నరసింహారావు జయంతి వేడుకలు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు.

పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశానిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆర్థికవేత్త, బహుభాషా కోవిదుడని, ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచ్చాడని, దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి అని



ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్.సి. డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా ఐఎన్ టి యు సి చైర్మన్ కూర వెంకట్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అద్యక్షుడు పల్లకొండ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌటం రవీందర్, నల్ల సత్యనారాయణ, దేశిని ఐలయ్య, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, వంశీ, బొంత సారంగం, డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ జాఫర్, తక్కలపల్లి మనోహర్, కొండ నాగరాజు, బంక సతీష్ యాదవ్, వల్లపు రమేష్, దోపతి రవి, కనుకుంట్ల కష్ణ, బండారి మురళి, తడక సుమన్, కంచరకుంట చిన్న, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని నాగార్జున పాఠశాల కరస్పాండెంట్ గుర్రం అశోక్ అన్నారు. మండలంలోని గట్లకాని పర్తి గ్రామంలోని నాగార్జున పాఠశాలలో బుధవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 102 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారతదేశానికి ప్రధానిగా పీవీ నరసింహారావు చేసిన సేవల గూర్చి విద్యార్థులకు వివరించారు.

రాజకీయాలలో అపర చాణక్యుడిగా పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వినీష్, ఉపాధ్యాయ బృందం ధనిల్ రాజ్, అనుప్రియ, ఆషారాణి, సబిత, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమదేవరపలి : మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలు గొప్పవని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు భీమదేవరపల్లి మండలంలోని పీవీ స్వగ్రామం వంగరలో పివి జయంతిని బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా పివి కాంస్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ దేశానికి దశ దిశ చూపిన మేధావి పివి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ సర్పంచ్ రజిత ఎంపీటీసీ కౌసల్య పీవీ సోదరుని కుమారుడు పీవీ మదనమోహన్ పాల్గొన్నారు.

సుబేదారి : భారతదేశంలో ఆర్థిక సంస్కరణలకు పునాదులు వేసిన గొప్ప పరిపాలన దక్షకుడు భారత పూర్వ ప్రధాని పాములపర్తి నరసింహారావు(పివి) అని ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. బుధవారం పివి 101 జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశం ఆర్థికంగా కష్టాలను ఎదుర్కొంటున్న సమయంలో ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి ప్రపంచంలో భారతదేశానికి ఒక ఉన్నతమైన గుర్తింపును తీసుకువచ్చిన గొప్ప పరిపాలన దక్షత గల వ్యక్తి పీవీ నరసింహారావు అని ఆయన అన్నారు. దేశంలో రాజకీయాన్నిచ్చితి ఉన్న సందర్భంలో మైనార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా పరిపాలించిన చాణిక్య రాజనీతిగ్యుడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సహక రిజిస్టర్ డాక్టర్ నరసింహారావు, లైబ్రరియన్ నరసయ్య, కళాశాల అధ్యాపకులు డాక్టర్ శేషు, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ సదాశివ్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సురేష్, డాక్టర్ ఫాతిమా, డాక్టర్ చారి, డాక్టర్ మోహన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



